జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
జన్మదిన శుభాకాంక్షలు ....ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు...
కోర్టు నోటీసులు/పబ్లిక్/ కంపెనీ నోటీసులు
మొదలగు ప్రకటనల కోసం
☏ 8886022523,9000621111
9948725373
నెంబర్లలో సంప్రదించగలరు

సంపుటి 16 సంచిక 43 విశాఖపట్నం గురువారం 05 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00




## టీడీపీ-జనసేన కూటమితో..

# కమలం పార్టీ కలవనంటోందా?

అమరావతి: ఏపీలో రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. టీడీపీ, జనసేనలు కలిసి ఉమ్మడి కార్యాచరణతో దూసుకుపోతున్నాయి. ఇంతకాలం మిత్రపక్షంగా ఉన్న బీజేపీకి జనసేన దూరం అయినట్టే కనిపిస్తోంది. టీడీపీ-జనసేనతో కలిసి వెళ్లాలా.. లేదా అన్న అంశంపై అధిష్టానం నిర్ణయం కోసం బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఎదురుచూస్తోంది. గతంలో బీజేపీ పెద్దలను ఒప్పిస్తానని చెప్పిన పవన్ కల్యాణ్% ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. దీంతో పొత్తులపై తేల్చుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర బీజేపీ నాయకత్వంపైనే పడింది. అటు టీడీపీ-జనసేన కలిసి పొత్తు పెట్టుకునేందుకు లెఫ్ట్ పార్టీలు కూడా సై అంటున్నాయి. బీజేపీ లేని కూటమి ఏర్పాటు తమ లక్ష్యమంటున్నారు కామ్రేడ్స్.పదేళ్ల రాజకీయ పోరాటం తర్వాత కూడా అసెంబ్లీలో అడుగుపెట్టకపోవడం పట్ల జనసేనలో అసంతృప్తి ఉంది. అధికారంలో భాగం కాలేకపోతున్నామన్న భావన కూడా బలంగా కేడర్‌లో ఉంది. ఎలాగైనా 2024లో అసెంబ్లీలో అడుగుపెట్టాలన్న నిర్ణయానికి జనసేన వచ్చింది. దీనికి టీడీపీతో పొత్తు ఒక్కటే పరిష్కారం అని నమ్ముతున్నారు పవన్ కల్యాణ్. సరిగ్గా టీడీపీ సంక్షోభంలో ఉన్న సమయాన్ని తనకు అనుకూలంగా మలుచుకుని పొత్తు ప్రకటించారు. బీజేపీ-జనసేన మధ్య స్నేహం ఉంది.. కానీ ఇద్దరు కలిసివెళ్లినా సీట్లు వస్తాయో రావోనన్న అనుమానం పార్టీలో ఉంది. 2020లో అవసరానికి ఎన్డీయేతో చేతులు కలిపినా.. రాజకీయంగా ఉనికి కాపాడుకోవాలన్న అభిప్రాయం జనసేనలో ఉంది. ఇందులో భాగంగానే బీజేపీ కంటే టీడీపీతోనే కలిసి వెళ్లటం మంచిదనే నిర్ణయానికి జనసేన వచ్చింది.

ఎన్డీయేలో భాగస్వామిగా ఉన్నామన్న పవన్ అనూహ్యంగా పొత్తులపై చేసిన ప్రకటన రాష్ట్ర బీజేపీని ఇరకాటంలో పడేసింది. కోర్ కమిటీలోనూ దీనిపై చర్చించిన నాయకులు చివరకు అధిష్టానమే ఫైనల్ అంటున్నారు. ప్రస్తుతం ఏపీలో పొత్తులపై బాల్ బీజేపీ కోర్టులోనే ఉంది. కాషాయం పెద్దల నిర్ణయం ఎలా ఉన్నా జనసేన శ్రేణులు మా త్రం టీడీపీతో పొత్తుకే సానుకూలంగా ఉన్నట్టు జరుగుతున్న పరిణామాలు చెబుతున్నాయి. పవన్ ప్రకటించిన వెంటనే టీడీపీ-జనసేన కేడర్లు ఉమ్మడి కార్యాచరణతో దూసుకుపోతున్నాయి. గతంలో పొత్తు ఉన్నా బీజేపీ కేడర్‌తో జనసేనలు మింగిల్ అయిన సందర్భాలు లేవు. టీడీపీతో పొత్తు అనగానే రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. మరి ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.

## కొత్తగా రూ.2851 కోట్ల పెట్టుబడులతో..

# రాష్ట్రానికి 13 పరిశ్రమలు

### విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సులో ఒప్పందాలు చేసుకున్న కంపెనీలు కార్యరూపం





అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని ఏపీ సీఎం వైఎస్ జగన్ చెప్పారు. ఆహారశుద్ధి, ఇథనాలు పరిశ్రమలను ఏపీ సీఎం వైఎస్ జగన్ బుధవారం నాడు వర్చువల్ గా ప్రారంభించారు. మొత్తం 13 ప్రాజెక్టుల ద్వారా రూ. 2,851 కోట్ల పెట్టుబడులు రానున్నట్టుగా ఆయన తెలిపారు. ఈ పరిశ్రమల ఏర్పాటుతో 6,705 మందికి ప్రత్యక్షంగా ఉపాధి దక్కుతుందన్నారు. ఈ పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగావకాశాలు దక్కుతాయని సీఎం జగన్ చెప్పారు. 13 జిల్లాల్లో ఏర్పాటయ్యే పరిశ్రమలతో యువతకు ఉపాధి దక్కుతుందన్నారు. ఆహారశుద్ధి పరిశ్రమల ద్వారా 90,700 మంది రైతులకు లబ్ది పొందే అవకాశం ఉందని సీఎం జగన్ వివరించారు. ప్రభుత్వం తరపున ఏమైనా సౌకర్యాలు అవసరమైతే ఒక్క ఫోన్ చేయాలని పారిశ్రామికవేత్తలకు సీఎం జగన్ సూచించారు. ఈ ఏడాది జూలై మాసంలో కూడ ఆహారశుద్ధి పరిశ్రమలను ఏపీ సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు. రూ. 1719 కోట్లతో ఆరు ఆహారశుద్ధి పరిశ్రమలను సీఎం ప్రారంభించారు. రాష్ట్రంలో ఆర్ బీ కేలను ఏర్పాటు చేసి రైతులకు తమ ప్రభుత్వం ఇతోధికంగా సహాయపడుతున్న విషయాన్ని సీఎం గుర్తు చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడ ఆర్‌బీకేల పనితీరును పరిశీలించారు. ఈ ఏడాది ఆరంభంలో విశాఖపట్టణంలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో రాష్ట్రంలో పలు పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి పలు సంస్థలతో రాష్ట్రప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా పలు సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాయి.

అనంతపురం జిల్లా డి.హీరేలాల్ మండలం జాజరకల్లు గ్రామంలో రూ. 544 కోట్ల రూపాయలతో ఏర్పాటు కానున్న బయో ఇథనాల్ తయారీ యూనిట్. దీని ద్వారా 500 మందికి ఉద్యోగాలు.శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర వద్ద రూ. 250 కోట్లతో ఏర్పాటు కానున్న ఎవరెస్ట్ స్టీల్ బిల్డింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ. ఈ పరిశ్రమ వల్ల 600 మందికి ఉపాధి. బాపట్ల జిల్లా కొరిసపాడు మండలం బుద్దవానిపాలెంలో ఏర్పాటు కానున్న శ్రావణి బయో ఫ్యూయల్ లిమిటెడ్ యూనిట్. రూ. 225 కోట్ల పెట్టుబడి. 200 మందికి ఉద్యోగ అవకాశాలు.శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం నరువ గ్రామంలో 57 ఎకరాల్లో ఏర్పాటు కానున్న నాగార్జున ఆగ్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్( ఎన్ఏసీఎల్) కంపెనీ.

బయో ఫెస్టిసైడ్స్, సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్, ఫ్లోరైన్ ఆధారిత కెమికల్స్ ఉత్పత్తి. రూ. 200 కోట్లతో ఏర్పాటు కానున్న యూనిట్ ద్వారా 200 మందికి ఉపాధి. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో రూ. 150 కోట్లతో ఏర్పాటు కానున్న రవళి స్పిన్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్ఎస్‌పీఎల్) యూనిట్. ఈ యూనిట్ ద్వారా సుమారు 1000 మందికి ఉపాధి.శ్రీ సత్యసాయి జిల్లా గుడిపల్లెలో రూ. 125 కోట్లతో ఏర్పాటు కానున్న యునైటెడ్ ఇండస్ట్రీస్ ఆటోమోటివ్ ప్లాస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్. ఈ యూనిట్ ద్వారా 750 మంది స్థానికులకు ఉపాధి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన సీఎం2 యూనిట్లను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం. తిరువతి జిల్లా వరదాయిపాలెం మండలం కంచర్లపాలెంలో డీవీ చాకోలేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, కోకో బట్టర్, కోకో పౌడర్ ఉత్పత్తులు యూనిట్ ప్రారంభం. రూ. 325 కోట్ల పెట్టుబడితో 250 మందికి ఉద్యోగఅవకాశాలు. ఏడాదికి 40వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి. **(మిగతా 2లో..)**




## ఓట్ల తొలగింపునకు విధానం ఉంది : ఇసి

అమరావతి : ఓటర్ల లిస్ట్‌లోని పేర్లపై ఫిర్యాదు అందగానే ఆ వ్యక్తుల ఓట్లను తొలగింపు సులభం ఏమీ కాదని కేంద్ర ఎన్నికల సంఘం హైకోర్టుకు చెప్పింది. ఒక విధానం ఉంటుందని, లిస్ట్‌లోని వాళ్ల పేర్లు తీసేయాలంటూ దరఖాస్తులు రాగానే రొటీన్‌గా తీసేయడానికి వీలుండదని ఈసీ తరఫు న్యాయవాది డిఎస్ శివదర్శన్ చెప్పారు. 5 అంతకంటే ఎక్కువ అప్లికేషన్లు వస్తే వాటిని ముగ్గురుతో కూడిన కమిటీ పరిశీలిస్తుందని వివరించారు. పేర్లను తొలగించాలని కోరుతున్నారో అలా తొలగించే వ్యక్తులకు నోటీసుల జారీ చేసి వివరణ కూడా పొందుతామన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర వివరాలతో అఫిడవిట్ వేయాలని ఈసీకి చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందర్‌రావుల డివిజన్ బెంచ్ మంగళవారం ఆదేశించింది. తన నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపు జరిగిందంటూ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణను అక్టోబర్ 31కి వాయిదా పడింది.

## రసాయనశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు

# నోబెల్ బహుమతి



స్టాకహోం : రసాయశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ పురస్కారం దక్కింది. మోంగి బావెండి, లూయిస్ బ్రుస్, అలెక్సి ఎకిమోవ్‌లను ఈ ఏడాది నోబెల్ పురస్కారానికి ఎంపిక చేసినట్లు కమిటీ బుధవారం ప్రకటించింది. క్వాంటమ్ డాట్స్ విశ్లేషణ, ఆవిష్కరణలో, నానో పార్టికల్స్ అభివృద్ధిలోనూ ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు కీలక పాత్ర పోషించినట్లు నోబెల్ కమిటీ తెలిపింది.క్వాంటమ్ డాట్స్, నానో పార్టికల్స్‌కు విశిష్టమైన గుణాలు ఉన్నాయి. ఎల్ఇడి టెలివిజన్ స్క్రీన్‌లు, సోలార్ ప్యానెల్‌లు మరియు వైద్య చికిత్సలో క్వాంటం డాట్‌లను అధికంగా వినియోగిస్తుంటారు. శస్త్ర చికిత్సలో కణితులను తొలగించడంలో వైద్యులకు సహాయపడతుంటాయి. భవిష్యత్తులో జరగబోయే క్వాంటమ్ కమ్యూనికేషన్ కోసం క్వాంటమ్ డాట్స్ కీలకం కానున్నట్లు నోబెల్ కమిటీ ప్రకటనలో తెలిపింది. అయితే రసాయన శాస్త్రంలో బహుమతి గ్రహీతల పేర్లు ప్రకటనకు ముందే లీక్ అయినట్లు, కొన్ని గంటల ముందు స్వీడిష్ మీడియా సంస్థలు ప్రకటించాయి. ఇలాంటి ఘటనలు అరుదుగా జరుగుతుంటాయని, నోబెల్ కమిటీ ప్రకటించేంతవరకు విజేతల పేర్లు బయటకు రాకుండా చూసేందుకు తీవ్రంగా యత్నిస్తుంటాయని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## ఎన్నికలు దగ్గర పడినప్పుడల్లా ఈడీ, సీబీఐ యాక్టీవ్ అవుతాయి: ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రివాల్



న్యూఢిల్లీ: దేశంలో ఎప్పుడు, ఎక్కడ ఎన్నికలు దగ్గరపడినా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ యాక్టీవ్ అవుతాయని ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రివాల్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో విచారణ జరుపుతున్న ఈడీ.. బుధవారం తెల్లవారుజాము నుంచిఆప్ ఎంపీ సంజయ్ సింగ్ నివాసంలో సోదాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో కేజ్రివాల్ తాజా వ్యాఖ్యలు చేశారు.సంజయ్ సింగ్ నివాసంలో నిర్వహిస్తున్న సోదాల్లో ఈడీకి ఏమీ దొరకవని కేజ్రివాల్ పేర్కొన్నారు. కొన్ని నెలల్లో 2024 లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయని, ఆ ఎన్నికల్లో ఓటమి తప్పదనే విషయం బీజేపీకి అర్థమైందని, అందుకే ఓటమిని తప్పించుకునేందుకు బీజేపీ సర్కారు విపక్షాలపై బురదజల్లుతోందని ఆయన ఆరోపించారు.



# నిన్నటికంటే నేడు, నేటికంటే రేపు బాగుండాలన్న మూల సిద్ధాంతంమే జగన్ మోహన రెడ్డి విధానం




తాడేపల్లిగూడెం, ప్రజాపాలన ప్రతినిధి : నిన్నటి కంటే నేడు, నేటికంటే రేపు బాగుండాలన్న మూల సిద్ధాంతం తో ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని సి.ఆర్.మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. తాడేపల్లిగూడెం లో అవర్ స్టేట్, అవర్ లీడర్ వైఎస్ఆర్ ఇంటలెక్చువల్ ఫోరం, సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన "సుపరిపాలన దిశగా ఆంధ్ర ప్రదేశ్ రూపాంతరం" సదస్సు లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మంచి మార్పుకోసం పనిచేయగలగడం సుపరిపాలన అన్నారు. గతంలో లేని విధంగా పేదలకు అవసరమైన వ్యవస్థలు నిర్మించి పరిపాలనను గడప గడపకు విస్తరింప చేయడం లో ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి రాష్ట్రంలో గొప్ప సంస్కరణలు తెచ్చారని ఆయన కొనియాడారు. ఇటువంటి వ్యవస్థలను నష్టపరచాలనుకుంటూ, వాటిపై విషం చిమ్ముతున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి పేదలకు అందచేస్తోన్న పథకాలన్నింటినీ మరింత ఎక్కువగా అమలు చేస్తామని ప్రతిపక్షాలు అనడమే ఆ పథకాలు విజయవంత మయ్యాయనడానికి గొప్ప ఉదాహరణ అని ఆయన అన్నారు. సంక్షేమ రంగం పై చేసే ఖర్చును మానవ వనరుల అభివృద్ధి కి చేసే ఖర్చుగా భావించాలన్నారు. రామాయపట్నం, మూలపాడు, మచిలీపట్నం లలో పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తూ, తీరప్రాంతాన్ని అభివృద్ధి పరచడంపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టారన్నారు. ఈరోజే 3వేల కోట్ల పెట్టుబడులతో 13 పరిశ్రమలకు ముఖ్యమంత్రి శ్రీకారంచుట్టారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తోన్న ప్రభుత్వానికి ప్రజలు అండగా వుండాలని కోరారు.

సంస్కృత, తెలుగు అకాడమి అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ పేదలకు విద్య, వైద్యం అందినపుడు సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. అలాంటి ప్రయోజనకర కార్యక్రమాలు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఊహా ప్రభుత్వానికి రెండుకళ్ళు అని ఆమె అన్నారు. ఇదే సుపరిపాలన అన్నారు. మన పేద పిల్లలు ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించడం గొప్ప విషయమని, ఆ క్రెడిట్ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కే చెందుతుందన్నారు.

## కౌలు ఇవ్వని సర్కార్..!

గుంటూరు, అక్టోబరు 4, :అమరావతికి భూములు ఇచ్చిన రైతులపై ఏపీ ప్రభుత్వం పగ సాధిస్తుందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటి వరకూ జరిగినవి కాకుండా చట్ట ప్రకారం ఇవ్వాల్సిన కౌలు కూడా ఇవ్వడం లేదు. రాజధాని నిర్మాణం కోసం తొమ్మిదేళ్ల క్రితం భూములు ఇచ్చిన రైతులకు ప్రతి ఏటా ఇచ్చే వార్షిక కౌలు అందజేయడంలో గత మూడేళ్లుగా తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అందరూ చిన్న, సన్నకారు రైతులే కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలు లేక.. కౌలు ఇవ్వక.. ప్రభుత్వం అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వక సమస్యలు ఎదుర్కొంటున్నారు. 2016 నుంచి 2019 వరకు ఏటా ఏప్రిల్ నుంచి మే చివరిలోగా వార్షిక కౌలు సొమ్ము రైతుల ఖాతాల్లో జమయ్యేది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2020 నుంచి ఏటా జూన్ నుంచి ఆగస్టులోగా జమ చేస్తూ వచ్చింది. ఈ ఏడాది ఇంత వరకు రైతుల ఖాతాల్లో వార్షిక కౌలు జమ కాలేదు. తమకు కౌలు సొమ్ము రాలేదని కోర్టును ఎవరైతే ఆశ్రయిస్తున్నారో వారికి మాత్రమే కౌలు చెల్లింపులు జరుగుతున్నాయి. కోర్టును ఆశ్రయించిన దాదాపు 2,400 మందికి ఈ ఏడాది వార్షిక కౌలు జమైంది. మిగతా వారికి ఇంతవరకూ జమకాలేదు. కోర్టులో పిటిషన్ వేయగానే సంబంధిత పిటిషన్‌దారులకు కౌలు చెల్లిస్తున్న సిఆర్‌డిఎ అధికారులు... మిగతా వారి గురించి పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. రాజధాని నిర్మాణ నిమిత్తం 2015లో సిఆర్‌డిఎకు భూములు అప్పగించిన 22,736 మంది రైతులకు పదేళ్లపాటు ఏటా పది శాతం పెంచేలా అప్పటి టిడిపి ప్రభుత్వం రాజధాని రైతులకు కౌలు సాయం ప్రకటించింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.30 వేలు, మూడు పంటలు పండే జరీబు భూముల రైతులకు ఎకరాకు రూ.50 వేలు కౌలు అప్పటి టిడిపి ప్రభుత్వం నిర్ధారించింది. ఈ మొత్తంపై ఏటా పది శాతం సొమ్ము పెంచి రైతుల ఖాతాల్లో జమయ్యేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తోన్నా, చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ సమీకరణలో 22,736 మంది రైతులు 33,717 ఎకరాల భూములు ఇవ్వగా, వీరికి 2015 నుంచి 2019 వరకు సకాలంలో కౌలు డబ్బులు వారి ఖాతాల్లో జమయ్యాయి. 2020 నుంచి ఏటా జాప్యం జరుగుతోంది. కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన వారికి మాత్రమే 2021 నుంచి ఏటా రైతులకు కౌలు సాయం అందిస్తున్నారు. ఈ ఏడాది మేలో ఇవ్వాల్సిన కౌలు సొమ్ము ఇంతవరకు రైతుల ఖాతాల్లో జమ కాలేదు. జీవో జారీ చేశామని ఓ సారి.. సీఎఫ్ఎంఎస్‌లో ఉన్నాయని మరోసారి వాదనలు వినిపించి మూడు, నాలుగు వారాల వాయిదా కోరుతున్నారు ప్రభుత్వ లాయర్లు. ఆ తర్వాత కూడా కోర్టును ఆశ్రయించిన వారికే ఇస్తున్నారు. గత రెండేళ్లుగా అసైన్డ్ రైతులకు కూడా కౌలు పరిహారం నిలిచిపోయింది. 29 గ్రామాల్లో మూడు వేల మంది అసైన్డ్ రైతులు ఉన్నారు. వీరి భూములు కూడా రాజధానికి తీసుకున్నారు. అసైన్డ్ భూముల అప్పగింతలో అక్రమాలు జరిగాయని సిఐడి అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ దర్యాప్తు పెండింగ్‌లో ఉండడంతో మూడు వేల మంది అసైన్డ్ రైతులకు కౌలు పరిహారం నిలిపివేశారు. ఏ భూమి వివాదంలో ఉంటే ఆ భూమికి పరిహారం నిలిపివేయాలని, అందరికీ నిలిపివేయడం సరికాదని అసైన్డ్ రైతులు గత రెండుళ్లుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

## పార్టీల వైపు స్టూడెంట్ లీడర్లు చూపు

వరంగల్, అక్టోబరు 4, :రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన స్టూడెంట్ యూనియన్ల నేతలు అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగేందుకు ఆరాటపడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీతో పాటు పలు పార్టీల నుంచి పదుల సంఖ్యలో స్టూడెంట్ లీడర్లు టికెట్లను ఆశిస్తున్నారు. కొందరు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ కొనసాగిస్తున్నారు. ఓయూ వేదికగా ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన పలువురు నేతలు బీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ తదితర పార్టీల్లో చేరారు. కొందరు ఆయా పార్టీల సానుభూతిపరులుగా కొనసాగుతున్నారు. 2014, 2018లో జరిగిన ఎన్నికల్లో విద్యార్థి నాయకులకు పార్టీలు మొండిచేయి చూపించాయి. బీఆర్ఎస్? కొంతమందికి టికెట్లు, కార్పొరేషన్ పదవులు ఇచ్చింది. కానీ, మిగిలిన పార్టీలు పెద్దగా పట్టించుకోలేదన్న విమర్శ ఉంది. ఇప్పటికే బీఆర్ఎస్ తన అభ్యర్థులను ప్రకటించింది. దీంతో ఎక్కువ మంది కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. ఉద్యమ నేతల్లో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీలే ఉన్నారు. కాంగ్రెస్ నుంచి టికెట్లు ఆశిస్తున్న వారిలో ఎక్కువ మంది ఓయూ నేతలే ఉన్నారు. సుమారు 20 మంది వరకూ టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రధానంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి మానవతారాయ్ సత్తుపల్లి నుంచి టికెట్ ఆశిస్తున్నారు. ఇలా పలువురు నేతలు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. హుజురాబాద్ నుంచి బల్మూరి వెంకట్ కూడా మరోసారి టికెట్ కోసం ట్రై చేస్తున్నారు. బీజేపీ తరఫున దేవరకొండ నుంచి కళ్యాణ్, మానకొండూరు నుంచి దరువు ఎల్లన్న, సూర్యాపేట/కోదాడ నుంచి సురేష్ యాదవ్, తుంగతుర్తి నుంచి అంజిబాబు దరఖాస్తు చేసుకున్నారు. నర్సాపూర్ నుంచి ఉమాశంకర్, డొర్నకల్ నుంచి నెహ్రూ నాయక్ తో పాటు పలువురు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. మరోపక్క బీఎస్పీలో చొప్పదండి నుంచి మంద రవీందర్ టికెట్లు ఆశిస్తున్నారు.

## బెంగాల్ లోనే ఎక్కువగా యాచకులు



న్యూఢిల్లీ, అక్టోబరు 4, :దేశంలో ఎక్కువగా బెంగాల్ లో యాచకులు ఉన్నారు. భిక్షాటన చేసుకుంటూ రెండు పూటల కడుపు నింపుకుంటున్నారు. అయితే ఇండియా చూసుకుంటే యాచకుల సంఖ్య ఎక్కువగానే ఉంది. వివిధ నగరాల్లో రోడ్లపై, సిగ్నల్స్ దగ్గర, మాల్స్ వెలువల, ఆలయం దగ్గర బిచ్చగాళ్లు కనిపిస్తూ ఉంటారు. భారతదేశంలో సుమారు 4 లక్షల మంది భిక్షాటన చేసుకుంటూ తమ కుటుంబాలను పోషిస్తున్నారు. వాస్తవానికి ఇవి ప్రభుత్వం చెబుతున్న గణాంకాలు. కానీ దీనికి మించిన సంఖ్యలో కూడా బిచ్చగాళ్లు ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం చూసుకుంటే అత్యధికంగా యాచకులు కలిగిన రాష్ట్రంగా పశ్చిమ బెంగాల్ నిలిచింది. ఆ రాష్ట్రంలో బిచ్చగాళ్ల సంఖ్య దాదాపు 81 వేలకు పైగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ప్రభుత్వ లెక్కల ప్రకారం చూసుకుంటే దేశంలో మొత్తం 4 లక్షల 13 వేల మంది భిక్షాటన చేసేవాళ్లు ఉన్నారు. అయితే వీరిలో రెండు లక్షల మందికి పైగా పురుషులు.. అలాగే దాదాపు రెండు లక్షల మంది మహిళలు భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అలాగే దీంతోపాటు చిన్నారులు సైతం యాచక వృత్తిలోనే ఉన్నారు. ఇక పశ్చిమ బెంగాల్ తర్వాత చూసూకుంటే ఉత్తరప్రదేశ్‌లో 65 వేలకు పైగా భిక్షాటన చేసుకునే వాళ్లు ఉన్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లు ఉన్నాయి. అయితే చండీగఢ్‌లో కేవలం 121 మంది భిక్షగాళ్లు మాత్రమే ఉన్నారు. ఇక మరోవైపు చూసుకుంటే.. దేశంలో అతితక్కువగా బిచ్చగాళ్లు ఉన్న ప్రాంతం లక్షద్వీప్. లక్షద్వీప్‌లో కేవలం ఇద్దరు మాత్రమే యాచకులు ఉన్నారు. అలాగే ఇది కాకుండా దాద్ర నగర్ హవేలీలో 19 మంది, డామన్-డయ్యూలో 22 మంది వరకు భిక్షాటన చేసుకునే వాళ్లు ఉన్నారు. ఇక్కడ మరో విషయం ఏంటంటే ఈ సంఖ్య అనేది కచ్చితమైనది కాదు. ఎందుకంటే ప్రభుత్వం 2011లో నిర్వహించినటువంటి జనాభా లెక్కల ఆధారంగానే ఈ గణాంకాలను ఉన్నాయి.

## లిక్కర్ స్కాంలో అందరూ అప్రూవర్లే

విజయవాడ, అక్టోబరు 4, : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎంపీ మాగుంట శ్రీనువాసులు కొడుకు మాగుంట రాఘవ అప్రూవర్‌గా మారిన సంగతి తెలిసిందే. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అప్రూవర్‌గా మారడానికి మాగుంట రాఘవ చేసుకున్న దరఖాస్తును తాజాగా రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదు చేసిన కేసులో మాగుంట రాఘవ అప్రూవర్‌గా మారారు. ఈ కేసులో జైలుకెళ్లిన మాగుంట రాఘవ ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు. రాఘవతో పాటు ఈ కేసులో మరో కీలక నిందితుడు దినేష్ ఆరోరా అప్రూవర్‌గా మారడాన్ని కూడా కోర్టు పర్మిషన్ ఇచ్చింది. ఇంతకు ముందే ఈ కేసులో మాగుంట రాఘవ తండ్రి.. వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి అప్రూవర్ గా మారారు. ఇ ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇప్పటికే 20 మంది నుండి కీలక సమాచారం సేకరించింది ఈడీ. హైద్రాబాద్ నుండి ఢిల్లీకి నగదు బదిలీపై ఈడీ అధికారులు ఫోకస్ పెట్టారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఇచ్చిన సమాచారంతో పలువురిని ఈడీ అధికారులు ప్రశ్నించారు. ఈ విషయమై ఈడీ అధికారులు దర్యాప్తులో మరింత దూకుడును పెంచింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మాగుంట రాఘవరెడ్డి, శరత్ చంద్రారెడ్డిలు అప్రూవర్ గా మారారు. ఈ కేసులో మాగుంట రాఘవ, శరత్ చంద్రారెడ్డిలు బెయిల్ పై ఉన్నారు. మాగుంట రాఘవ బెయిల్ మంజూరైంది. వైద్య కారణాలతో రాఘవకు ఢిల్లీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈడీ అధికారులు ఎప్పుడు పిలిచినా.. చెన్నై లేదా దిల్లీ కార్యాలయంలో వారి ఎదుట హాజరుకావాలని కోర్టు ఆయన్ను ఆదేశించింది. చెన్నైకే పరిమితం కావాలన్న న్యాయస్థానం.. ప్రతి మంగళ, శుక్రవారాల్లో సాయంత్రం 4గంటలకు ఈడీ ఎదుట రిపోర్టు చేయాలని సూచించింది. ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లొద్దని.. పాస్‌పోర్ట్‌ను సరెండర్ చేయాలని దిల్లీ హైకోర్టు ఆదేశించింది. సౌత్ లాబీలో ఒక్క కవిత తప్ప అందరూ అప్రూవర్లుగా మారారు. కవిత తనను ఈడీ విచారణను పిలవడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టులో కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. ఈ పిటిషన్‌పై ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను నవంబర్ 20కు వాయిదా వేసింది. అక్టోబర్ 18న పిఎంఎల్ఎ కేసులకు సంబంధించి ప్రత్యేక ధర్మాసనం విచారణ ఉందని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ తెలిపారు.

## జీవవైవిధ్య నర్సరీ నిర్వహణ తీరు అత్యద్భుతం

### వ్యవసా య శాఖ ఏడి ఎఫ్రాయిమ్, వ్యవసాయ కళాశాల డీన్ శ్రీనివాసరావు



వేటపాలెం, అక్టోబర్ 04, ప్రజా పాలన : జీవ వైవిధ్య మండలి వారి నర్సరీ నిర్వహణ తీరు అత్యద్భుతమని, నిర్వాహకు లు ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శవనం చంద్రారెడ్డి చూపే శ్రద్ధ అభినందనీయమని, వ్యవసాయ శాఖ ఏడి ఎఫ్రాయిమ్, బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాసరావు లు అన్నారు. వేటపాలెం మండలం అక్కాయిపాలెం పంచాయితీ పరి ధిలోని, లక్ష్మీపురంలోని జీవ వైవిధ్య నర్సరీని వారు సంద ర్శించారు. వర్మి కంపోస్ట్ యూనిట్, వర్మి వాష్ యూనిట్, ఔషధ ఆయుర్వేద జీవవైవిధ్య మొక్కలను అత్యంత ఆసక్తిగా పరిశీలించారు. నిర్వాహకులు శవనం చంద్రారెడ్డిని అభినంది స్తూ,అనితర సాధ్యమైన లక్ష మొక్కల నర్సరీ నిర్వహణను చాలా బాగా చేస్తున్నావని మె చ్చుకుంటూ, పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా అతిధులకు నర్సరీ నిర్వాహకులుచంద్రారెడ్డి మొక్క లను అందజేశారు. కార్యక్రమం లో బాపట్ల వ్యవసాయ కళాశా ల ప్రొఫెసర్ జాకబ్, సుధా, ఏ ఈ ఓ గోపి తదితరులు పాల్గొ న్నారు.

## సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి: సి.ఐ.సోమశేఖర్




చీరాల, అక్టోబర్ 04, ప్రజా పాలన : విద్యార్థుల తమ విలు వైన కాలాన్ని వృధా చేయకుం డా, సమయాన్ని సద్వినియో గం చేసుకుంటూ, చక్కగా చదు వుకొని ఉన్నత స్థాయికి ఎదగా లని, సీఐ సోమశేఖర్ విద్యార్థు లకు పిలుపునిచ్చారు. చీరాల భారతి డిగ్రీ కళాశాల వార్షికోత్స వ వేడుకలు అత్యంత ఘనం గా, ఉత్సాహంగా, ఉల్లాసంగా జరిగాయి. కళాశాల డైరెక్టర్ మన్నేపల్లి బ్రహ్మయ్య అధ్య క్షతన జరిగిన, వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి.ఐ.సోమ శేఖర్ మాట్లాడుతూ, విద్యార్థు లు విద్యతో పాటు, విద్యేతర రంగాలలో కూడా రాణించాల ని, ఉన్నతమైన చదువులు చది వి, మంచి ఉద్యోగాలు సాధిం చి, సమాజానికి ఉపయోగప డేలా ఉత్తమ పౌరులుగా ఎద గాలని పిలుపునిచ్చారు. కళా శాల ప్రతినిధులు మాట్లాడు తూ, నేటి పోటీ ప్రపంచంలో సాంకేతికత పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కళాశాల విద్యార్థులతో కలిసి, కళాశాల ప్రతినిధులు, సి.ఐ. సోమశేఖర్ ని ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా కళా శాల విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా, ప్రదర్శించిన సాం స్కృతిక ప్రదర్శనలు, అందరినీ విశేషంగా అలరించాయి. కార్య క్రమంలో కళాశాల డైరెక్టర్లు మే జర్ తోట రోశయ్య, ఎం. బ్రహ్మ య్య, టి.భూపేంద్ర, ప్రిన్సిపాల్ యు.జయశంకర్ ప్రసాద్, అ ధ్యాపకులు డాక్టర్ జె.అనూరా ధ, సంజీవ కుమార్, రమేష్, వెంకటేశ్వర్లు తదితర అధ్యాప కులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొ న్నారు.

## రాష్ట్రానికి13 పరిశ్రమలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ యూనిట్ ద్వారా దాదాపు 18వేల మంది రైతులకు లబ్ధి.వైయస్సార్ కడప జిల్లా పులివెందుల మండలం బ్రాహ్మణపల్లిలో అరటి ప్రాసెసింగ్ క్లస్టర్‌ను ప్రారంభించిన సీఎం వైయస్.జగన్.రూ. 4 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు.బనానా పౌడర్, స్టెమ్ జ్యూస్, హనీ డిప్డ్ బనానా, కప్స్, ప్లేట్ల తయారీ.700 మంది రైతులకు మేలు. లి3 పుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి, 1 ఆయిల్ పామ్ కంపెనీ ఏర్పాటుకు ఎంఓయూ.విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం, మద్ది గ్రామంలో ఓరిల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇనిస్టెంట్ వెజిటబుల్ చట్నీస్ తయారీ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన సీఎం. 175 మందికి ఉపాధి అవకాశాలు.ఇన్‌స్టంట్ చట్నీలు, పౌడర్లు తయారు చేయనున్న కంపెనీ. 50 కోట్ల రూపాయల పెట్టుబడి. 175 మందికి ఉద్యోగాలు, ఏడాదికి 7,500 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి, 1000 మంది రైతులకు ప్రయోజనం.అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం, కొడవటిపూడి గ్రామంలో అరకు కాఫీ తయారీ యూనిట్‌ను ఏర్పాటుకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం.రూ.20 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు, 200 మందికి ఉద్యోగ అవకాశాలు. దాదాపు 1000 మంది గిరిజన రైతులకు చేకూరనున్న లబ్ధి.ఏడాదికి 12 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి.రూ. 65 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 13 ప్రాంతాల్లో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం.పాలకొండ, పార్వతీపురం, చింతపల్లి, భీమిలి, రాజానగరం, రంపచోడవరం, సూళ్లూరుపేట, పీలేరు, జమ్ములమడుగు, ఆదోని, నంద్యాల, కదిరిలలో యూనిట్లు ఏర్పాటు.తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, అయ్యవరంలో ఆయిల్ పామ్ కంపెనీ ఏర్పాటుకు అవగాహన ఒప్పందంపై సంతకాలు.ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందం కదుర్చుకున్న 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సంజయ్ గోయెంకా, ఏపీఎఫ్‌పీఎస్ సీఈఓ శ్రీధర్‌రెడ్డి. రూ.250 కోట్లతో 50 ఎకరాల్లో ఏర్పాటు కానున్న ఆయిల్ పామ్ ప్యాక్టరీ ద్వారా సుమారు 1500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.గంటకు 60 టన్నుల ఉత్పత్తి సామర్థ్యం. 25వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ఉపయోగకరం.

## గడప గడపలో ఆనందం.. ఆత్మీయత..!



తిరుపతి జిల్లా, రామచంద్రపురం మండలం, అక్టోబర్ 04 (ప్రజాపాలన న్యూస్): గడప గడపలో ఆత్మీయత.. ఆనందం వెల్లివిరిసింది.. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపలో సంతోషాన్ని నింపడంతో జనం జగనన్నకు జేజేలు పలుకుతున్నారు. చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం రాయలచెరువు పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. గ్రామ శివార్లలో పూల వర్షం కురిపించిన మహిళలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతి గడపలో ఆత్మీయతను పంచుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. గ్రామంలో చిన్న పాటి సమస్యలు ఆయన దృష్టికి తెచ్చిన మహిళల ముందే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేయడంతో చేసిన మేలు మరవబోమని తప్పక గెలిపిస్తామని మాట ఇచ్చారు.

**అర్హతే ప్రామాణికంగా.. సంక్షేమం..**

జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు కులం, మతం, ప్రాంతం, వర్గం, పార్టీ అన్న తేడా లేకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకున్నందుకు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వివరించారు. గ్రామంలో స్థానిక మహిళలు సైతం జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో తమకు గౌరవం పెరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మా స్థలాలను మాకు ఇప్పించండి అంటున్న రజకులు



కడప జిల్లా ప్రజాపాలన ప్రతినిధి కోడూరు మండలం ఐత్రం పేట పంచాయతీలో ఉన్న విజయనగర్ కాలనీ లో ఉంటున్న రజకులు. ఈరోజు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రజకులు మాట్లాడుతూ మా స్థలాలను కొందరు నాయకులు ఆక్రమించుకొని పట్టా చేపించుకోవడం జరిగినది. ఎన్నో ఏళ్ల నుండి మా గ్రామఅనుభవంలో ఉన్న 70 సెంట్లు భూమిని తన స్వాధీనం చేసుకుని ఇతరులకు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. వీళ్లకు సపోర్ట్ చేస్తున్న బి కోడూరు ఎమ్మార్వో విద్యాసాగర్ పై చర్యలు తీసుకొని మా స్థలాన్ని గ్రామ ప్రజలకు స్వాధీనం చేయవలసిందిగా అధికారులను కోరుకుంటున్న గ్రామస్తులు.

## యువత ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందదాయకం

**వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్**



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 4: యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం ఆనందదాయకమని ఆనందపురం మండలం వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. బుధవారం ఆనందపురం గ్రామం ఎగువ యాతపేట వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శ్రీ విఘ్నేశ్వర సేవా సంఘం అధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ నిర్వహించడం జరిగింది. ఈ వినాయక చవితి ఉత్సవాలకు ఏఎంసీ మాజీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు ఆయన కుమారుడు ఆనందపురం మండలం వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తమ వంతు సహకారంగా రూ 30వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ యువత ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా ఆనందదాయకమని అన్నారు ఇటువంటి కార్యక్రమాల్లో యువత పాల్గొనడం ద్వారా దేవుడి పట్ల భక్తి, జాలి, దయ వంటి సుగుణాలను అలవర్చుకోవచ్చున్నారు. కార్యక్రమంలో కుప్ప గౌరి (భారత్ గ్యాస్ ), ముడసల శ్రీను కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## 170 మంది పిల్లలకు రక్త పరీక్షలు చేపించిన అధ్యాపకులు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 4: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం స్థానిక మున్సిపల్ హైస్కూలు 18 వ వార్డు భీముని పట్నం నందు ఈరోజు పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం గారి ఆధ్వర్యంలో జగనన్న విద్యార్థుల ఆరోగ్యంలో భాగంగా WHS ANM లు భానుమతి ఆర్ భవాని కె పైడ్రాజు ఆశ వర్కర్ ఈశ్వరమ్మ లు %ఎదీ% స్క్రీనింగ్ టెస్ట్ లు అనగా హిమోగ్లోబిన్ టెస్టులు పాఠశాలలో ఉన్న సుమారు 170 మంది విద్యార్థులకు చేయడమైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థి రక్తహీనత లేకుండా చూసుకోవాలని తెలియజేశారు అందుకని జగనన్న ప్రవేశపెట్టిన అంబలిని చెక్కినీ తప్పకుండా విద్యార్థులు అందరూ తినాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నయీామ్ ,సుజాత కుమారి, అల్లాడ శ్రీనివాసరావు వెంకట్రావు ఆల్తి రామకృష్ణ కే టీవీ లక్ష్మి అశోక్ వై.వి రవికుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అక్టోబర్ 7న చలో అలంపూర్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 4 (ప్రజా పాలన ప్రతినిధి.)ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అక్టోబర్ 7వ తారీఖున చలో అలంపూర్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు.ఆలంపూర్ నుండి మందకృష్ణ మాదిగ చేపట్టే మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర ను విజయవంతం చేయాలి.పల్నాడు జిల్లా నరసరావుపేట టౌన్ కేంద్రంలో ఎన్జీవో హెూం వద్ద లిఎంఎస్పి ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలోలి ఎమ్మార్పీఎస్ అక్టోబర్ 7 నుండి అలంపూర్ నుండి ప్రారంభమయ్యే లిమందకృష్ణ మాదిగలి మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఎస్సి వర్గీకరణ సాధన కోసం పాదయాత్రతో పల్లెల్ని ఏకం చేస్తాం.. మోసాన్ని ఛేదించి జాతికి విజయాన్ని అందించేలా జాగృతం చేస్తాం.మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో ఆలంపూర్ కు తరలాలి.. కృష్ణన్న పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టాలి.ఈవాల్ పోస్టర్ విడుదల కార్యక్రమానికి లిముఖ్య అతిథులుగా ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ అద్దంకి బాబు మాదిగ, పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎం ఎస్ పి కనుమూరి కోటేశ్వరరావు మాదిగ ,పల్నాడు జిల్లా కన్వీనర్ మాదిగలు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ఎంఎస్పి పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు, దేవరకొండ సుశీల మాదిగ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు, సత్యానందం మాదిగ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు, శీను మాదిగ పల్నాడు జిల్లా ఎం ఎస్ పి సీనియర్ నాయకులు, మల్లవరపు బాబు మాదిగ ఎం ఎస్ పి పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు, చిరుగురి నాగరాజు మాదిగ, నరసరావుపేట ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి, వడ్లమూరి కోటేశ్వరరావు మాదిగ పిడుగురాళ్ల మండల అధ్యక్షురాలు, కందుకూరి శ్యామ్ మాదిగ పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు, ఆర్లగడ్డ బాలరాజు మాదిగనరసరావుపేట టౌన్ విద్యార్థి నాయకుడు అరివేణి నాగేంద్రబాబు మాదిగ నరసరావుపేట టౌన్ యువసేన నాయకుడు, ఆర్లగడ్డ ఏసుబాబు మాదిగ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,

## పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు సహకారం అందించడం శుభపరిణామం



సత్తెనపల్లి ప్రజాపాలన :రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో కన్స్యూమర్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి తుమ్మల వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక 23వ వార్డులోని వెంకటపతి నగర్ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, జామెంట్రీ బాక్సులు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వార్డు కౌన్సిలర్ ఆకుల రమేష్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి ద్వారా మా వార్డులో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఈరోజు కూడా మా వార్డులోని పాఠశాల విద్యార్థులకు సహకారం అందించినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ బాపతు శ్రీనివాసరెడ్డి, జోనల్ చైర్మన్ బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్, రోటరీ క్లబ్ అధ్యక్షులు మాతంగి సాంబశివరావు, సెక్రటరీ సరికొండ రమాదేవి, ట్రెజరర్ వనమా నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు ధర్మారావు, కన్స్యూమర్ రైట్స్ ప్రతినిధులు తుమ్మల వెంకటేష్, ఆవులమంద కమలాకర్, రేవంత్, శ్రీధర్ బాబు, షేక్ మహబూబ్ సుభాని, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అంచుల వారి పాలెం గ్రామం లో “జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్



రాజుపాలెం- ప్రజాపాలన : రాజుపాలెం మండలం అంచుల వారి పాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆరోగ్యంపరంగా పరిపూర్ణంగా ఉండాలనేదే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ లక్ష్యమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని వివరించారు.వైద్యో నారాయణో హరిఃఅని. వైద్య శిబిరములో అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికల్ కిట్ ను రోగులకు అందించారు. మొత్తం గా ఈ క్యాంప్ లో 342 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వటం జరిగింది . ఇంకా ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ హరి సూరమ్మ నాగేశ్వరరావు , గ్రామ సచివాలయ కన్వీనర్ వెపూరి స్వామి శంకర్ రావు , వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మణరావు డాక్టర్ సుష్మా గారు, డాక్టర్ రవితేజ నాయక్ , డాక్టర్ కిషోర్, డాక్టర్ సుబ్బారావు పంచాయతీ వార్డు సభ్యులు వైస్ సర్పంచ్ గలభ ధనలక్ష్మి గారు, డబ్బురీరి అయ్యేరయ్యా బసవల లక్ష్మి గారు ,కడియం వెంకట నరసమ్మ గారు ,కడియం నాగేంద్రం గారు, అంచుల మణిబాబు గారు ,గ్రామ పెద్దలు అంచుల పుల్లయ్య గారు, అంచుల సత్యనారాయణ గారు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది,ఇతర ప్రజాప్రతినిధులు, వైద్య బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఘాడి తప్పిన ప్రజా పంపిణీ వ్యవస్థ



బ్రహ్మంగారి మఠం (ప్రజా పాలన ప్రతినిధి.):మండలం పరిధిలో నీ రేషన్ షాపులలో వీటికి సంబంధించి వైఎస్సార్ సిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల వద్దకే ప్రజా పంపిణీ కొసం రేషన్ వాహనాలు ఏర్పాటు చేశారు. కానీ ఇది పూర్తిస్థాయిలో అమలు కావడం లేదనీ విమర్శలు తావిస్తోంది. వీటిపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు నిదర్శనం, తూతు మంత్రంగా ఓకటి రెండు రోజులు వాహనాలు గ్రామంలో వీధుల్లో తిప్పి పంచుతున్నారని, మిగతా రోజులు డీలర్లు తమ ఇంటి వద్ద పంచుతున్నారని మరి డబ్బాలు పెట్టి తూకం వేసి దాదాపు 3 కిలోలు లబ్ధిదారులకు తక్కువ వేస్తున్నారని వాపోతున్నారు. దీనిపైన పలుసార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించిన దాఖలాలు లేవని, రేషన్ డీలర్ల కు రాజకీయ అండదండలతోనే ఇలా జరుగుతుందని లబ్ధిదారులు తెలుపుతున్నారు. మరి కొన్ని షాపులలో చక్కెర ఇవ్వడం లేదని, అర్ధ కిలో 20 రూపాయలు తీసుకుంటున్నారని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో రేషన్ బియ్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరుచున్నారు.

## పాపిరెడ్డి పల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం




కడప జిల్లా :(ప్రజా పాలన ప్రతినిధి.) బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లే సచివాలయ పరిధిలోని పాపిరెడ్డి పల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామి రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి ఉచితంగా వైద్య నిపుణులతో వైద్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యమని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురాంరెడ్డి పేర్కొన్నారు,రాష్ట్రవ్యాప్తంగా 45 రోజులపాటు గ్రామాలలో ప్రతి సచివాలయం పరిధిలోని ఈ వైద్య శిబిరాలు నిర్వహించబడునని ముందుగా ఆరోగ్యపరమైన సమస్యలను గుర్తించి చికిత్స అందించే నూతన అధ్యాయానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం పేదవాడి వైద్యంపై ఇంత శ్రద్ధ చూపలేదన్నారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అవసరమైన పరీక్షలు చేసి రోగనిర్ధారణ పరీక్షలు చేయడమే కాకుండా వారికి ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా సేవలు మందులు అందిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, బ్రహ్మంగారి మఠం మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ రాజా నాయుడు,స్పెషల్ ఆఫీసర్ నరసింహారెడ్డి, ఎంపీడీవో వెంగమణి రెడ్డి, సహకార సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మన్యం శంకర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, సచివాలయ కన్వీనర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జె.అన్నవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం జగన్మోహన్రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని ఏలేశ్వరం సొసైటీ అధ్యక్షుడు కొండపల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం జె.అన్నవరం గ్రామంలో సర్పంచ్ బాజీకి కన్నారావు,ఎంపీటీసీ కిలారి గిరీషా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన పలు విభాగాలు ఏర్పాటు చేశారు.నాయకులు సైతం బీపీ,కంటి తదితర పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్రెడ్డి ప్రజల కోసం ఆరోగ్య శ్రీ,108 అంబులెన్స్ ప్రారంభిస్తే సీఎం జగన్మోహన్రెడ్డి రెండు అడుగులు ముందుకు వేసి ప్రజల కోసం ఫ్యామిలీ డాక్టర్స్,విలేజ్ క్లినిక్స్,జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారని కొనియాడారు.గ్రామ ప్రజలు తమకు వైద్య సేవలు ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కాలారీ సత్యనారాయణ,సింగిరెడ్డి సోమన్న దొర, గ్రామ యువ నాయకులు ఉమ్మిత్తి వెంకటరమణ,పి హెచ్ సి,104 సిబ్బంది,ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎమ్ లు,అంగన్ వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**


గురువారం 05,అక్టోబరు 2023

# ప్రాంతీయపార్టీలపై బీజేపీ దండయాత్ర!

మాజీముఖ్యమంత్రి చంద్రబాబు అడ్డగోలు అరెస్టు వెనక ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి హస్తం బయటకు కనిపిస్తున్నప్పటికీ, పరోక్షంగా కేంద్రంలోని మోదీ సర్కారు అండ, అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం ఈ పని చేయగలుగుతుందా అన్న అనుమానాలు బలంగానే ఉన్నాయి. దేశంలో ప్రాంతీయ పార్టీలను బలహీనపరిచి, వాటికి ఉనికే లేకుండా చేయాలన్న వ్యూహంలో భాగంగా బీజేపీ దృష్టి తెలుగుదేశంపై పడిందా? వెయ్యేళ్ల తర్వాత భారతదేశంలో హిందూ సామ్రాట్ పాలన ప్రారంభమైందని మోదీ అధికారంలోకి వచ్చిన కొత్తలో బీజేపీ నేతలు చెప్పుకొనేవారు. ఈ పాలనలో బీజేపీకి అనేకానేక జ్ఞాత, అజ్ఞాత లక్ష్యాలున్నాయి. వాటిలో ఒకటి, దేశంలో బీజేపీ తప్ప మరే ఇతర పార్టీనీ బతకనివ్వకపోవటం. బీజేపీ ప్రవచించే ఒకే దేశం–ఒకే పన్ను, ఒకే దేశం–ఒకే ఎన్నిక జాబితా చాలా పెద్దది. ఈ జాబితాలో తదుపరి వచ్చేవి ఒకే పార్టీ, ఒకే నేత, ఒకే మతం, ఒకే ధర్మం. ఒకే పార్టీ అంటే బీజేపీ, ఒకే నేత అంటే నరేంద్రమోదీ, ఒకే మతం అంటే హిందూమతం, ఒకే ధర్మం అంటే మనుధర్మం. ఈ సుదీర్ఘ అజెండాతో ముందుకెళ్తున్న బీజేపీ, మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్‌ను బలహీనపరచటంపై దృష్టి సారించింది. కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదాన్ని ఇచ్చింది. ఆ దిశగా గణనీయమైన విజయాలనే సాధించింది. కాంగ్రెస్‌కు లోక్‌సభలో ప్రతిపక్ష హోదాకు అవసరమైనన్ని సీట్లు కూడా రాకుండా ఎన్నికల రణరంగంలో చిత్తుగా ఓడించగలిగింది. రాహుల్‌గాంధీని అసమర్థుడిగా చిత్రీకరించే ప్రచారవ్యూహాన్ని విజయవంతంగా అమలు చేసింది. ఈ తొమ్మిదేళ్లకాలంలో అనేక అపహాస్యాలను, ఆన్‌లైన్ ట్రోలింగ్‌లను ఎదుర్కొన్న రాహుల్‌గాంధీ ఇప్పుడిప్పుడే ఆ 'అసమర్థుడి' ముద్ర నుంచి బయటపడుతున్నారు. కాంగ్రెస్ విషయంలో అనుకున్న ఫలితాలను సాధించిన బీజేపీ.. దేశంలో బలంగా ఉన్న ప్రాంతీయపార్టీలను బలహీనపర్చటంపై రెండోదశలో దృష్టి పెట్టింది.మోదీ హయాంలో తొలినుంచీ చూస్తున్నదేమిటంటే, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే ఎటువంటి మొహమాటాలు, పార్లమెంటరీ సంప్రదాయాలు, నిబంధనలు పట్టించుకోకుండా ముందుకు వెళ్లటమే. సమాజంగానీ, ప్రపంచంగానీ ఏమనుకుంటుంది అన్న భయం మచ్చుకైనా కానరాదు. అంటే, పూర్వకాలంలో రాజులు అశ్వమేధయాగం జరిపిన విధంగా అన్నమాట. ఆ అశ్వం ఎక్కడెక్కడికి వెళ్తే ఆ ప్రాంతమంతా రాజుదే. 'నాకు లొంగి సామంతుడిగా ఉంటావా? యుద్ధంలో చస్తావా?' రెండే రెండు ప్రత్యామ్నాయాలు. ప్రాచీనత పట్ల ఎంతో అనురక్తి ఉన్న ఆర్‌ఎస్‌ఎస్ ముద్దుబిడ్డ బీజేపీ ఈ ఆధునికకాలంలో కూడా వాటిని పాటిస్తోంది. చట్టబద్ధపాలనగానీ, న్యాయస్థానాలుగానీ, పౌరసమాజం విమర్శగానీ, అంతర్జాతీయంగా నగుబాటు కావటంగానీ ఇవేవీ దానికి పట్టవు. లొంగకపోతే ఈడీలు, బేడీలు, జైళ్లు. ప్రత్యర్థి శిబిరంలోని ప్రాంతీయపార్టీలనే కాదు, తమ ఎన్‌డీఏ శిబిరంలోని పార్టీలనూ డొల్ల చేయటంపైనా అది దృష్టి పెట్టింది. ఎన్‌డీఏలోనే ఉన్న అన్నాడీఎంకే తొలిగా అలా దెబ్బతిన్నది. జయలలిత మరణం తర్వాత ఆ పార్టీ శశికళ కేంద్రంగా బలోపేతం అవుతున్న దశలో, ఆమెను అరెస్టు చేయించి పళనిస్వామి, పన్నీర్‌సెల్వం మధ్య ఆ పార్టీ రెండుగా చీలే పరిస్థితులను సృష్టించింది బీజేపీ. తమిళనాడులో బలమైన రాజకీయ పార్టీ అయిన అన్నాడీఎంకే నేడు ఉనికి కోల్పోయే పరిస్థితుల్లో ఉంది. ఇక పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్‌నూ బలహీనపరిచే ప్రయత్నాలు చేయడంతో ఎన్‌డీఏతో ఉన్న 24 ఏళ్ల బంధాన్ని తెంచుకొని అకాలీదళ్ బయటకు వచ్చింది. తర్వాత దశలో బీజేపీ చూపు మరో చిరకాల మిత్రపక్షమైన శివసేనపై పడింది. ఎన్డీయేను వీడి కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వాన్ని, పార్టీని అస్థిరపర్చటానికి బీజేపీ చేయని ప్రయత్నం లేదు. చివరకు ఏక్‌నాథ్‌శిండేతో శివసేనలో చీలిక తెప్పించి, ఉద్ధవ్ ప్రభుత్వాన్ని కూల్చటమేగాక, తాజాగా మరో ప్రాంతీయపార్టీ ఎన్సీపీని అజిత్‌పవార్ ద్వారా చీల్చి శరద్ పవార్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో మిత్రపక్షంగా ఉన్న జేడీయూలోనూ బీజేపీ తిరుగుబాటును ప్రోత్సహించింది. అయితే, బీజేపీ రాజకీయాల గురించి తెలిసిన నితీశ్ తనపై దాడి జరగకముందే ప్రతిదాడి జరిపి తనను తాను రక్షించుకున్నారు. ఎన్‌డీఏకు గుడ్‌బై చెప్పి, ఆర్జేడీతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ దృష్టి ఇప్పుడు టీడీపీపై పడిందా? తెర వెనుకనుంచి చంద్రబాబు అరెస్టు తతంగాన్ని నడిపిస్తోందా? అన్న సందేహాలు ప్రజల్లో, రాజకీయపక్షాల్లో తలెత్తుతున్నాయి. బీజేపీ అధిష్ఠానం, కేంద్రప్రభుత్వం అనుమతి లేకుండా ఇది జరిగే అవకాశమే లేదని వివిధ పార్టీల నేతలు అంటున్నారు కూడా. ఈ నేపథ్యంలో, దేశంలోని ప్రాంతీయపార్టీలు తమ మధ్య ఉన్న వైరుధ్యాలను పక్కనపెట్టి, బీజేపీతో సమష్టిగా తలపడితే తప్ప ఈ దాడిని ఎదుర్కోలేవు. ఇప్పటికే ఇండియా కూటమి రూపంలో ఐక్యత దిశగా ముందడుగు పడింది. దీనిని మరింత బలోపేతం చేసేలా కార్యాచరణ ఉండాలి. అయితే, బీజేపీ దండయాత్రను ఎదుర్కోవటానికి పార్టీలు చేతులు కలిపితే సరిపోదు. పార్టీల కలయిక వల్ల తాత్కాలిక విజయాలు సాధ్యమవుతాయేమోగానీ శాశ్వత విజయం లభించదు. బీజేపీని నడిపించే ఆర్‌ఎస్‌ఎస్‌ను సైద్ధాంతికంగా ఎదుర్కోకుండా ఇది సాధ్యం కాదు. భారతదేశాన్ని హిందూరాజ్యంగా మార్చాలన్నది ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం. ఆకర్షణీయంగా కనిపించే ఈ పదానికి అర్థం ఏమిటి? నేడు దేశంలో 140 కోట్ల జనాభా ఉంటే వారిలో హిందువుల సంఖ్య 110 కోట్లు. వీరు మూడు వేల కులాలుగా, 25 వేల ఉపకులాలుగా విడిపోయి ఉన్నారు. ఈ సామాజిక అంతరాలకు తోడు ఆర్థిక, లింగపరమైన అంతరాలు ఉన్నాయి. వీటిని ఆర్‌ఎస్‌ఎస్ ఎలా పరిష్కరిస్తుంది? దాని వద్ద ఉన్న ప్రణాళికలేమిటి? లేక, అనేకమంది అనుమానిస్తున్న విధంగా మనుధర్మంలోని చాతుర్వర్ణ సిద్ధాంతం ప్రకారం, కులాల అంతరాలను మరింత బలోపేతం చేస్తుందా? స్త్రీలపై వివక్షను మరింత పటిష్ఠపరుస్తుందా? ఆర్థిక అంతరాలను పాపపుణ్యాలతో ముడిపెట్టి శాశ్వతం చేస్తుందా? వీటన్నింటిపై విస్తృతమైన చర్చలు జరిగి యావత్ దేశప్రజానీకానికి లోతైన అవగాహన కలిగించాలి.

# ఇదంతా వ్యూహమా, భయమా?

సంఘటనలే సత్యాలు కావు. సత్యాలు అగోచరంగా ఉంటాయి. కనుకనే ఆ హవా ఎటు వీస్తోంది? అన్న ప్రశ్నకు ఆస్కారమేర్పడింది. 2024 సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని తలెత్తిన ప్రశ్న ఇది. తమ పట్ల ప్రజాభిప్రాయం జనవరి 2023లో ఉన్నంత అనుకూలంగా ఇప్పుడు లేదేమోనని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మరీ ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ భావిస్తున్నట్టు ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికలలో గెలుపు ఎవరిది అన్న విషయమై తొమ్మిది నెలల క్రితం ఒక ఏకీభావం ఉన్నది. ఇది కల్పించిన ఆత్మ విశ్వాసంతో మోదీ ప్రభుత్వ పాలన నల్లేరు మీద బండిలా సాగిపోతుండేది. అయితే గత కొద్దివారాలుగా ఆ పరిస్థితి కానరావడం లేదు. వివిధ నిర్ణయాలు అనాలోచితమైనవిగా అనిపిస్తున్నాయి. హడావిడి చర్యలు చేపట్టడం కనిపిస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లును శీఘ్రగతిన ఒక హిందీ పేరుతో రూపొందించి, ఆమోదం పొందడంలో మోదీ సర్కార్ పాలన తొట్రుపాటు పరాకాష్ఠకు చేరింది. మోదీ ప్రభుత్వం పట్ల దేశ ప్రజల మనస్థితిలో ఏమైనా మార్పు చోటు చేసుకుందా?ఆగస్టు 31న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల గురించి హఠాత్తుగా ప్రకటించారు. వర్షాకాల సమావేశాలు ముగిసి ఇరవై రోజులు కాకముందే ప్రత్యేక సమావేశాలు ఎందుకు? అనేక ఊహాగానాలు జరిగాయి. నాటకీయత సంపూర్ణంగా ప్రతిబింబించిన 'ప్రత్యేక సమావేశాల' ప్రకటన తక్షణ లక్ష్యం కూడా అదే కదా! ప్రస్తుత (17వ) లోక్‌సభ గడువు ముగియక ముందే 18వ లోక్‌సభకు ఎన్నికలు నిర్వహించాలని మోదీ సంకల్పించారా అన్నది అందరి మనసులను తొలిచివేసిన ప్రశ్న. ప్రత్యేక సమావేశాల ఎజెండా ఏమిటో ప్రభుత్వం ప్రకటించలేదు. సమావేశాల ప్రారంభ, ముగింపు తేదీలు మినహా మరెలాంటి సమాచారాన్ని వెల్లడించలేదు. అయితే, కేంద్రమంత్రులతో సహా బీజేపీ అగ్రనాయకులలో చాలామందికి ప్రత్యేక సమావేశాల ఎజెండా ఏమిటో నిజంగా తెలియదని వెల్లడవడంతో చర్చించాల్సిన అంశాలపై తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదనే వాస్తవం స్పష్టమయింది. బహుశా, ప్రత్యేక సమావేశాలకు నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ, వాటి ప్రారంభ దినానికి మధ్య అనేక రోజులపాటు చర్చకు చేపట్టాల్సిన అంశాల విషయమై అనేక తర్జన భర్జనలు జరిగివుంటాయి. ఈ వ్యవహారం ఒక వాస్తవాన్ని స్పష్టంగా సూచించింది. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించాలంటే మోదీ ప్రజాకర్షణ శక్తి, సంక్షేమ కార్యక్రమాలపై నింగీ నేలను ఏకం చేసే ప్రచార ఘోష మాత్రమే సరిపోవన్న అంచనాకు బీజేపీ నాయకత్వం మరింత గట్టిగా వచ్చిందన్నదే ఆ వాస్తవం. మోదీ ప్రజాదరణతో పాటు హిందూత్వపై ఆధారపడినా అంతిమ ఫలితం తమకు అనుకూలంగా ఉండకపోవచ్చనే అభిప్రాయానికి బీజేపీ నాయకత్వం వచ్చినట్టుంది.ఎట్టకేలకు రెండు విస్తృత అంశాలతో ముందుకు సాగేందుకు బీజేపీ నాయకత్వం నిర్ణయించింది. వాటిలో మొదటిది మహిళా రిజర్వేషన్ బిల్లు. గత తొమ్మిదేళ్లుగా ఈ అంశాన్ని 2014, 2019 సార్వత్రిక ఎన్నికల ప్రణాళికలకే పరిమితం చేసిన బీజేపీ మహిళా బిల్లుకు పార్లమెంటు ఆమోదం పొందిన తరువాత దానిని తన ఘనవిజయంగా చాటుకొంటోంది. అయితే ఇదొక నిరర్థక విజయమనే చెప్పాలి. ఎందుకంటే మహిళలకు ఆ రిజర్వేషన్ల ఫలాలు




అందడం సుదూర కాలంలో మాత్రమే సాధ్యం. పైగా ప్రతిపక్షాలు, ముఖ్యంగా 'ఇండియా' భాగస్వామ్యపక్షాలు బిల్లుకు సంపూర్ణ మద్దతునిచ్చాయి. ఇక రెండో అంశం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం. ఈ ఏకకాల ఎన్నికల గురించి బీజేపీ చాలాకాలంగా మాట్లాడుతున్నది. ప్రత్యేక సమావేశాల నోటిఫికేషన్ జారీ చేసిన మరుసటి రోజునే ఏకకాల ఎన్నికల నిర్వహణకు దోహదం చేసే విధి విధానాలను సూచించేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు మోదీ సర్కార్ ప్రకటించింది. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' మన లక్ష్యం కావాలని బీజేపీ పిలుపునిచ్చింది. జూన్ 2019లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఈ విషయం గురించి చివరిసారి వినిపించింది. ఆ తరువాత ప్రత్యేక సమావేశాలను ప్రకటించిన మరుసటి రోజు మాత్రమే ప్రస్తావనకు వచ్చింది. ఆ తరువాత ఒకటిన్నర రోజుల పాటు ప్రతిపాదిత కమిటీకి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వం వహిస్తారన్నది మినహా కమిటీలోని ఇతర సభ్యులు, పరిశీలనాంశాల గురించి ఎటువంటి సమాచారం లేదు.ప్రత్యేక సమావేశాల ఎజెండాపై చర్చలు ఒక సంభావ్యత నుంచి మరో సంభావ్యతకు ఊగులాడాయి. చివరకు ప్రభుత్వం ఒక 'తాత్కాలిక' ఎజెండాను వెల్లడించింది. దీనిపై కూడా అనేక ఊహాగానాలు సాగాయి. ఈ ఎజెండాలోని అంశాల జాబితాలో ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి ఉద్దేశించిన బిల్లు కూడా ఉన్నది. ఎన్నికల కమిషన్‌ను బలహీనపరిచేందుకు ఉద్దేశించిన ఈ బిల్లును ప్రత్యేక సమావేశాలలో ప్రవేశపెట్టనే లేదు. చివరకు గడువుకు ఒక రోజు ముందే పార్లమెంటు ఉభయ సభలను నిరవధిక వాయిదా వేశారు. ప్రత్యేక సమావేశాల నిర్వహణ విషయమై ప్రభుత్వానికి ఒక పటిష్ఠ ఆలోచన లేదన్న విషయాన్ని ఈ నిర్ణయాలు స్పష్టం చేశాయి. రాజకీయ పరిణామాలతో కలవరపడుతున్న ప్రభుత్వ పెద్దల ఒక గందరగోళ చర్యే ప్రత్యేక సమావేశాలు అని రుజువయింది. 'ఇండియా' అనే సంక్షిప్త నామంతో మరింతగా సంఘటితమైన ప్రతిపక్షాల కూటమి ముంబైలో మూడో సమావేశానికి సంసిద్ధమవుతున్న సందర్భంలో పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నోటిఫికేషన్ జారీ అయింది. అంతిమంగా బహుళ లక్ష్యాలు నెరవేరాయి%--% 'ఇండియా' ముంబై సమావేశానికి మీడియా కవరేజి సరైన విధంగా లభించలేదుబీ మోదీ ఉద్దేశపూర్వకంగా చేపట్టిన ఈ చర్యలు, నిర్ణయాల గురించి మాత్రమే పత్రికలు రాయడం, టీవీలలో చర్చించడం జరిగింది. ఇక ప్రజల పిచ్చాపాటీలో దొర్లే అంశాలేవో మరి చెప్పాలా? ప్రతిపక్షాల బెంగళూరు సమావేశం తరువాత, వాటి సమష్టి కార్యక్రమానికి పోటీగా టీమ్ మోదీ మరో 'సంఘటన'ను సృష్టించడం ఇది రెండవ సారి. 'ముంబై' నుంచి దృష్టిని మళ్లించడానికే ఎన్డీఏను పునరుద్ధరించారు. 2019 అనంతరం అది సమావేశమవడం ఇదే మొదటిసారి. ఇదే తరహా సందర్భం మరొకటి కూడా ఉన్నది. 'ఇండియా' సమన్వయ సంఘం తొలిసారి సమావేశమవనున్న తరుణమది. అదే సమయాన, జీ20 శిఖరాగ్రాన్ని జయప్రదంగా నిర్వహించిన నేపథ్యంలో సహచరుల నుంచి సత్కారాలను అందుకోవడానికి బీజేపీ ప్రధాన కార్యాలయాన్ని మోదీ సందర్శించారు. ఆ ప్రశంసల హోరులో 'ఇండియా' సమన్వయ కమిటీ సమాలోచనలు మీకేమైనా వినిపించాయా? జీ20 శిఖరాగ్రానికి కొద్ది రోజుల ముందు శతాధిక కోట్ల భారతీయులు ఒక శుభోదయాన 'భారత్'లో మేల్కొన్నారు! మన దేశం పేరును ఇక ఇండియా అని కాకుండా భారత్‌గా పిలవాలని మోదీ సర్కార్ నిర్ణయించింది. ఈ అధికారిక నిర్ణయం జీ20 ప్రభుత్వాధినేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పంపిన విందు ఆహ్వానంలో ప్రతిబింబించింది. ఆ తరువాత 20వ ఆసియాన్ %--%ఇండియా శిఖరాగ్రానికి నరేంద్ర మోదీ భారత్ ప్రధానమంత్రిగా హాజరయ్యారు. జీ 20 న్యూఢిల్లీ శిఖరాగ్ర సమావేశాలలో నరేంద్ర మోదీ ముందున్న నేమ్ ప్లేట్‌లో భారత్ ప్రధానమంత్రి అని ఉండడాన్ని చాలా మంది గమనించారు. గమనార్హమైన విషయమేమిటంటే 2014%--%15లో ఇండియాకు 'భారత్'గా పునర్నామకరణం చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఒక వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఆ అభ్యర్థనను మోదీ ప్రభుత్వం తిరస్కరించింది. ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు వెళ్లినప్పుడు కూడా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోలేదు. కానీ, ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' అనే సంక్షిప్త నామంతో ప్రజల ముందుకు వెళ్లడం మోదీని బాగా కలవరపరిచింది. ప్రత్యర్థిని వాక్బాణాలతో చీల్చి చెండాడాలి కదా. మరి ఆ కూటమిని 'ఇండియా' అని ప్రస్తావించడమెలా? మోదీ మేధ పదునెక్కింది. ఫలితంగా రాజకీయపరిభాషకు రెండు కొత్త పదాలు చేరాయి. అవి: 'ఇండి అలయెన్స్'బీ 'ఘమండియా'. 'పేరులో ఏముంది' అని ప్రశ్నించడంలో షేక్‌స్పియర్ కచ్చితంగా పొరపడ్డాడు. 'మన పేర్లలోనే మన ఆత్మలు ఉన్నాయి' అని జార్జి మెరిడిత్ చక్కగా చెప్పాడు. 'ఇండియా' ఆత్మ మోదీని భయపెట్టింది, సందేహం లేదు. కలవరపెడుతున్న కొత్త పరిస్థితులను ఎదుర్కొనేందుకు మోదీ నిరాలోచనగా దుస్సాహసాలకు పాల్పడుతున్నారు. ఆయన వ్యాకులతలు భ్రాంతిజనకమైనవని, తాత్కాలికమైనవని అంతిమంగా రుజువవుతాయేమో?! ఆ సవాళ్లనన్నిటినీ సమర్థంగా అధిగమించి సార్వత్రిక ఎన్నికల సమరంలో ఆయన మరోసారి జయకేతనం ఎగురవేయనూ వచ్చు. అయితే మోదీ వరుసగా ఒకదాని తరువాత మరొకటి అమలుపరుస్తున్న ఈ ఎత్తుగడల వెనుక ఉన్న మూల కారణమేమిటి? దీన్ని కనుగొనడం చాలా ముఖ్యం. మోదీని ఓడించేందుకై 'ఇండియా'కు అదొక అవకాశాన్ని కల్పిస్తుందా అన్నది కూడా చూడాలి. అంతేకాదు మరికొన్ని ప్రశ్నలు కూడా అడిగి తీరాలి. నిర్ణయించిన గడువు కంటే ఒక రోజు ముందుగానే నిరవధికంగా వాయిదా పడిన పార్లమెంటు ప్రత్యేక సమావేశాల 'ప్రత్యేకత' ఏమిటి? ఇంతకూ వచ్చే డిసెంబర్‌లో పార్లమెంటు శీతాకాల సమావేశాలు అసలు జరుగుతాయా? వేచి చూడాలి.

# భావస్వేచ్ఛకు బేడీలు

ఆన్‌లైన్ న్యూస్‌పోర్టల్ 'న్యూస్‌క్లిక్' మీద ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసులు మంగళవారం తెల్లవారుజామునే దాడి చేశారు. ఢిల్లీ, దాని పొరుగు ప్రాంతాల్లో ఆ పోర్టల్‌లో పనిచేస్తున్న పాత్రికేయులు, సిబ్బంది ఇళ్ళలో సోదాలు జరిగాయి. వారినుంచి ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లు ఇత్యాది ఎలక్ట్రానిక్ పరికరాలన్నింటినీ స్వాధీనం చేసుకున్నారు. అనేకమంది పాత్రికేయులను కస్టడీలోకి తీసుకోవడంతో పాటు, పోర్టల్ సంపాదకుడు ప్రబీర్ పురకాయస్థ, సీనియర్ జర్నలిస్టు పరంజొయ్ గుహ ఠాకుర్తా తదితరులను ఉదయంనుంచి సాయంత్రం వరకూ పోలీసులు ప్రశ్నించారు. ఈ పోర్టల్ ద్వారా తమ అభిప్రాయాలను ప్రకటించే చరిత్రకారులు, సామాజిక కార్యకర్తలు, వ్యాఖ్యాతల ఇళ్ళలో కూడా సోదాలు జరిగాయి. దేశవ్యాప్తంగా వివిధ పాత్రికేయ సంఘాలు ఈ దాడులను ఖండించాయి. ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా నిరసన చేపట్టి, సంఘటిత పోరాటానికి పిలుపునిచ్చింది. ఇప్పటికే ఢిల్లీ హైకోర్టుకు ఈ మీడియా సంస్థ తమ ఆదాయవ్యయాలు, నిధుల సమీకరణ వివరాలు సమర్పించిన నేపథ్యంలో, మళ్ళీ ఇలా విరుచుకుపడటం మిగతా మీడియా సంస్థలను భయపెట్టడానికేనని పాత్రికేయులు విమర్శిస్తున్నారు.ఊపా కేసుకు తోడు ఈ మధ్యనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) దాడులు చేసి, ఈ సంస్థ విదేశీవిరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్‌ఎ) నిబంధనలను అతిక్రమించి, విదేశాలనుంచి డబ్బు సేకరించిందని కేసు పెట్టిన నేపథ్యంలో, ఈ సోదాలు జరిగినట్టు చెబుతున్నారు. కనీసం ఎఫ్‌ఐఆర్‌లో ఏముందో కూడా తమకు తెలియచేయడం లేదని న్యూస్‌క్లిక్ పాత్రికేయులు వాపోతూంటే, ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం తమకు లేదని సమాచార, ప్రసార మంత్రి అనురాగ్ ఠాకూర్ అంటున్నారు. నెవిల్లే రాయ్ సింఘమ్ అనే ఒక అమెరికన్ మిలియనీర్, చైనా అధికారిక మీడియాతో కలిసి పనిచేస్తూ, వివిధ అంశాలపై చైనా అభిప్రాయాలను ఇతర దేశాల్లో ప్రచారం చేసేందుకు సహకరిస్తుంటారని, ఆయన పోషిస్తున్న నెట్‌వర్క్‌లో న్యూస్‌క్లిక్ ఉన్నదని న్యూయార్క్‌టైమ్స్‌లో ఆగస్టు 5న ప్రచురితమైన కథనాన్ని బీజేపీ నాయకులు ప్రచారంలో పెడుతున్న విషయం తెలిసిందే. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే లోక్‌సభలో ఈ కథనాన్ని చూపిస్తూ, 'భారత వ్యతిరేక వాతావరణం' సృష్టించడానికి చైనానుంచి ఈ పోర్టల్‌కు, రాహుల్‌గాంధీకీ డబ్బు ముడుతోందని ఆరోపించారు కూడా. ఈ కథనం ఆధారంగానే ఇప్పుడు న్యూస్‌క్లిక్ కథంతా కదులుతోందని కొందరు అంటారు.తమనుంచి స్వాధీనం చేసుకొనే సమయానికి ల్యాప్‌టాప్‌లలో ఎంత సమాచారం ఉన్నదో తెలియచెప్పే 'హ్యాష్ వాల్యూ'ని రికార్డు చేయకుండానే ఢిల్లీ పోలీసులు వాటిని పట్టుకుపోవడంతో, భవిష్యత్తులో తమకు వ్యతిరేకంగా చాలా కుట్రపూరిత ఆధారాలు వాటిలో నిక్షిప్తమయ్యే ప్రమాదం ఉన్నదని పాత్రికేయులు ఆందోళన చెందుతున్నారు. ఢిల్లీ స్పెషల్ సెల్‌లో న్యూస్‌క్లిక్ సీనియర్ పాత్రికేయులను గంటలపాటు లోతుగా ప్రశ్నించిన అంశాలు కూడా అనుమానాలు రేకెత్తించేవే. షాహీన్ బాగ్ ప్రతిఘటన, మోదీ ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం సాగిన రైతు ఉద్యమం, కరోనా సంక్షోభం వంటి అంశాలపై వీరంతా వార్తలు, వ్యాఖ్యలు రాశారా, వ్యాఖ్యానాలు చేశారా అన్నది ఆ ప్రశ్నల సారాంశం. ఈ అంశాల్లో మోదీ ప్రభుత్వ వైఫల్యాన్ని ఈ పోర్టల్‌ద్వారా పాత్రికేయులు, మేధావులు విమర్శించిన విషయం రహస్యమేమీ కాదు. దీనికితోడు, అదానీ సంస్థ అక్రమలావాదేవీలపై, మోదీ ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాలమీద ఠాకుర్తా వంటివారు ఘాటైన పరిశోధనాత్మక కథనాలు అనేకం రాశారు కూడా. 'ప్రభుత్వానికి, దేశానికి' ఇలా వ్యతిరేకంగా రాస్తున్నందుకు మీకు ఎక్కువమొత్తం ముడుతోందా? అని కూడా పోలీసులు న్యూస్‌క్లిక్ పాత్రికేయులను ప్రశ్నించారట. ప్రస్తుత పాలకుల భావజాలంతోనూ, విధానాలతోనూ ఏకీభావం ప్రకటించని ప్రజాసంఘాలైనా మీడియా సంస్థలైనా ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయో తెలిసిందే.

# 92 సంవత్సరాల తర్వాత భారత్‌లో కుల జనగణన

బాపట్ల జిల్లా ప్రజపాలన అక్టోబర్ 4: నితీష్ తేజస్వి యాదవ్ ల సాహసోపేత చర్యజన గణన స్ఫూర్తి ప్రదాతలునేతాజీ ములాయం సింగ్ అఖిలేష్ యాదవ్ ,జనగణన సాధకులు నితీష్ కుమార్ తేజస్వి యాదవ్ లకు పాలాభిషేకంసమాజ వాది పార్టీ ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా శాఖ బీసీ బహుజన అల్ప సంఖ్యాక వర్గాల సమన్వయంతో నిర్వహణసమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షుడు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ 1931 బ్రిటిష్ భారత్ కుల జనగణన తర్వాత సుమారు 92 సంవత్సరాల తర్వాత బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఎంతో సాహసోపేతంగా ఆరు నెలల లో ప్రత్యర్థి వర్గాలు కోర్టు కేసుల ద్వారా అనేక ఇబ్బందులు పెట్టినప్పటికీ ఎంతో సమయనముతో అనేక వ్యయ ప్రయాసల కోర్చి కుల జనగణన



పూర్తి చేయడమే కాకుండాఅక్టోబర్ రెండో తారీకు గాంధీ జయంతి రోజున విడుదల చేయటం చాలా హర్షనీయం. వీరు నేతాజీ ములాయం సింగ్ యాదవ్ కుల జనగణన కోసం చేసిన ప్రయత్నాలు, అఖిలేష్ యాదవ్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో తాను గెలిస్తే ఆరు నెలలలో జనగణన పూర్తి చేస్తాను అనుటతో బీహార్ ద్వయం స్ఫూర్తి పొంది తాము ఆచరణలో చేసి చూపించారు. ఎందువలనంటే ప్రధాని మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం వారు కుల జన గణన చాలా సంక్లిష్టమైన కార్యక్రమము మరియు సమాజంలో సంఘర్షణలకు దారితీస్తుంది అంటూ దాటవేశారునేటికీ భారత ప్రభుత్వం వారు ఓబీసీ రిజర్వేషన్ల అమలకు ప్రాతిపదికగా 1931 బ్రిటిష్ ప్రభుత్వం వారిచే భారతదేశ జనాభా సుమారు 30 కోట్లు ఉన్నప్పటి కుల జనగణన వివరాలు నేటికీ అనగా సుమారు 130 కోట్లు భారతదేశ జనాభా ఉన్నప్పుడు కూడా మండల్ పోరాటం ద్వారా వచ్చిన ఓబీసీ ప్రయోజనాల అమలుకు అన్వయించటం పట్ల బీసీ వర్గాల సంక్షేమము అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వాల చిత్త శుద్ధి శంకించవలసి వస్తుంది అనే సందేహాన్ని వెలిబుచ్చారు.

కార్యక్రమ ప్రారంభంలో మహాత్మ జ్యోతిభాపూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి తదుపరి పూలే గారి సాక్షిగా కుల జనన యోధు లైన ములాయం సింగ్, అఖిలేష్ యాదవ్,నితీష్ కుమార్ తేజస్వి యాదవ్ ల ఫోటోలు కలిగిన చిత్రపటానికి పాలాభిషేకం చేయుటం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజవాది పార్టీ రాష్ట్ర నాయకుడు ఎనుముల భాస్కర్ గౌడ్ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి బాపట్ల పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు ఉప్పాల మురళి గౌడ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నక్కల రాంబాబు రిటైర్డ్ ప్రభుత్వ టీచర్ మరియు యుటిఎఫ్ నాయకుడు రతన్ రాజు రైల్వే రిటైర్డ్ ఉద్యోగి భాస్కరరావు , గడ్డం ఏలియా రిటైర్డ్ ప్రభుత్వ టీచర్. బహుజన టీచర్ పెడరేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ బీసీ నాయకులు తోట నాగేశ్వరరావు రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి, బాపట్ల జిల్లా నాయి బ్రాహ్మణ సంఘ కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య,, మాజీ సైనిక సంక్షేమ సంఘ మాజీ కార్యదర్శి తోట దుర్గారావు మైనార్టీ నాయకులు నాగూర్ బీసీ నాయకులు గవిని కోటేశ్వరరావు చిట్టిబాబు బాపట్ల పడమర సత్రం గ్రామ పెద్ద కొమ్మనబోయిన ఫణి యాదవ సంఘ నాయకులు భత్తుల బాబురావు , YEPA ఉపాధ్యక్షుడు భోయిన శ్రీనివాసరావు గౌడ సామాజిక నాయకులు మొర్ల చిన్న వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు కార్యక్రమం అనంతరము ఆహుతులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది నమస్కారములతో మేధ శ్రీనివాసరావు అధ్యక్షుడు సమాజ వాది పార్టీ బాపట్ల జిల్లా

# చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి జన నీరాజనం



తిరుపతి జిల్లా, పాకాల మండలం, అక్టోబర్ 04 (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కాడెద్దులతో నాగలి పట్టి పొలం దున్నారు. సామిరెడ్డి పల్లిలో మిరప నారు వేసేందుకు ఓ రైతు కాడెద్దుల నాగలితో పొలం దున్నుతున్న క్రమంలో అక్కడికి వెళ్ళిన మోహిత్ రెడ్డి వ్యవసాయ పరిస్థితులను ఆరా తీశారు. అంతే కాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రం ఏర్పాటు, రైతు భరోసా ఇస్తుండటం పట్ల రైతుకు హర్షం వ్యక్తం చేశారు. చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాకాల మండలం సామిరెడ్డి పల్లి పంచాయతీలో చేపట్టిన గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమానికి ప్రజలు నీరాజనాలు పలికారు. బుధవారం పంచాయతీ పరిధిలో సామిరెడ్డి పల్లి, సామిరెడ్డి పల్లి హరిజనవాడ, తోటపల్లి, కోనపరెడ్డిపల్లి, పెద్ద పాకాల హరిజనవాడ, పెద్ద పాకాల గ్రామాలలో మోహిత్ రెడ్డి పర్యటించారు. ముందుగా సామిరెడ్డి పల్లిలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి గడప గడపకు పర్యటించారు. ప్రతి గడపలో అపూర్వ ఆదరణ లభించింది. తమ గ్రామంలో చేసిన అభివృద్ధిని మోహిత్ రెడ్డి దృష్టికి తెచ్చిన గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. మా గ్రామ ప్రజలంతా మేవెంటే ఉంటామంటూ హామీ ఇచ్చారు. ప్రతి ఇంట ఆప్యాయంగా పలకరిస్తూ.. వృద్ధులను అవ్వా, తాత బాగున్నారా అంటూ మనవడిలా ఆత్మీయతను కనబరిచారు. వారి అవసరాల కోసం ఆర్థిక సాయం చేస్తూ కుటుంబ సభ్యుడిగా మోహిత్ రెడ్డి మారాడు. అంతకుముందు మోహిత్ రెడ్డికి పార్టీ శ్రేణులు గజ మాలతో ఘనంగా సన్మానించారు. పూల వర్షం కురిపించారు. బాణసంచా భారీ పేలుళ్లతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహిళలు అడుగడుగునా హారతులు పట్టారు. గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమం ద్వారా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజల్లోకి వెళ్లి ఏదేని వారి సమస్యలు తెలుసుకొని అప్పటికప్పుడే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు వివరించారు. బుక్ లెట్ లను అందజేశారు.

**మళ్లీ సీఎం గా జగనన్న..: మోహిత్ రెడ్డి**

రాష్ట్రంలో ప్రజారంజక పాలన కొనసాగిస్తూ.. అన్ని వర్గాల ప్రజలు విశ్వసించే నాయకుడిగా సీఎం జగనన్న తిరిగి సీఎం చేసేందుకు ప్రజలందరూ సంకల్పించాలని విజ్ఞప్తి చేశారు. 60 సంవత్సరాల పైబడిన వృద్దులకు పెన్షన్ అందజేస్తూ.. వారి పెద్ద కొడుకుగా ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాలతో సమృద్ధిగా సహకారం అందజేస్తున్నారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో పల్లెలు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెలిపారు. ఇదే స్థాయిలో నేను కూడా సంకల్పిస్తానని, ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆదరించి ఆదరించాలని విన్నవించారు. పాకాల మండల ప్రజలు చూపుతున్న ఆధరణ ఎనలేనిది వెల్లడించారు.

**రూ. 2.39 కోట్లతో అభివృద్ధి పనులు**

సామిరెడ్డి పల్లి పంచాయతీలో రూ. 2.39 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని మోహిత్ రెడ్డి తెలిపారు. ప్రతి పల్లెల్లో మురుగు ప్రవాహానికి అవసరమైన కాలువలు నిర్మాణం చేపట్టామన్నారు. గతంతో పోలిస్తే రహదారులు అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. గ్రామ పరిపాలనకు అవసరమైన సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రం, పాల శీతలీకరణ కేంద్రం, వెల్నెస్ సెంటర్, వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ, జగనన్న సమావేశ మందిరం, ఆర్వో వాటర్ ప్లాంట్ తదితర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పల్లెల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు మోటార్ల ఏర్పాటు, పైప్ లైన్ ఏర్పాటు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సామిరెడ్డి పల్లి పంచాయతీ ప్రజలు, పార్టీ శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల నుంచి మళ్లించడానికి బాబు అరెస్ట్...

తిరువతి జిల్లా, చంద్రగిరి మండలం, అక్టోబర్ 04 (ప్రజాపాలన న్యూస్): రాష్ట్రంలో వస్తున్న ప్రభుత్వ వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మరలించటానికే చంద్రబాబు నాయుదుని ఎలాంటి ఆధారాలు లేని ఇలాంటి అక్రమ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపారని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ చంద్రగిరి నియోజకవర్గ కేంద్రంలో గత 20 రోజులుగా "తాము సైతం చంద్రన్నకు అండగా" అంటూ నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో బుధవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు, యువత పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. అనంతరం దీక్షా శిబిరానికి చేరుకొని ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన దీక్ష చేస్తున్న నియోజకవర్గ ప్రజలకు పులివర్తి నాని సంఘీంభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అది నాయకుడు బెయిలు పైన విడుదల కావాలని టిడిపి శ్రేణులు నిరసన కార్యక్రమాలలో పాల్గొంటూ ఉంటే, వైసిపి నాయకులు సందట్లో సడేమియా అన్న చందాన దొంగ ఓట్ల ప్రక్రియకు పూనుకుంటున్నారని ఆరోపించారు. టిడిపికి అనుకూలమైన వారి ఓట్లను తొలగించడానికి పన్నాగాలు పన్నుతున్నరని వివరించారు. ఇలాంటి వాటిల్లో వైసిపికి చంద్రగిరి ఆదర్శమని, ముందు ఇక్కడ చేపట్టి, అనంతరం రాష్ట్ర మంత అమలు చేస్తున్నట్లు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం విలువైన సహజ వనరులకు పుట్టినిల్లుని, ఇప్పటికే ఇక్కడున్న సహజవనరులను



ఎక్కువ మొత్తంలో ఎమ్మెల్యే తన అనుచర వర్గంతో కలిసి దోచుకున్నారని చెప్పారు. సహజ వనరుల దోపిడీకి అడ్డుకట్ట వేసే పరిస్థితి చంద్రగిరి నియోజకవర్గంలో కాన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విషయానికి టిడిపి కార్యకర్తలను బెదిరిస్తున్నారని, అలాంటి తాటాకు చప్పులకు టిడిపి శ్రేణులు బెదరని వైసీపీ గుర్తెరిగి ప్రవర్తిస్తే మంచిదని హెచ్చరించారు. ఇప్పటికే ఓపిక నశించిందని టిడిపి ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ కావటంతో వైసిపి మునుగడ సాధించ గలుగుతూ ఉందని, ఇకమీదట దెబ్బకు దెబ్బ తీయటానికి వెనుకాడ బోమన్నారు. స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి గత నెల వరకు నియోజకవర్గంలో 410 కోట్లతో అభివృద్ధి చేసేసినట్లు చెప్పేవాడని, ఈ నెలలో 975 కోట్లు అభివృద్ధి చేశామని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నట్లు చెప్పరు. తుడా నిధులలో పనులు అన్ని ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల సూట్ కేస్ కంపెనీలకే పోతున్నట్లు నియోజకవర్గ ప్రజలకు తెలిసిపోయింది అన్నారు. ఇలా చెప్పుకుంటూ వెళ్తే అవినీతి గుట్టలు ఎన్నో ఉన్నాయని తెలియజేశారు. ఏది ఏమైనా తమ అధినేత అక్రమరసుదు నుంచి విడుదలయ్యే వరకు నిరసన దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ దీక్షలకు మద్దతు తెలుపుతున్న అన్ని వర్గాల ప్రజలకు, మహిళలకు, యువతకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు చెప్పారు . ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం లోని చంద్రగిరి ,పాకాల, రామచంద్రాపురం, తిరుపతి రూరల్, చిన్నగొట్టిగల్లు, యర్రావారి పాలెం మండలాల నుంచి టిడిపి, శ్రేణులు, మహిళలు, యువత , నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు రక్షణకై చలో స్టీల్ ప్లాంట్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 4 : విశాఖ ఉక్కు రక్షణకై చలో స్టీల్ ప్లాంట్ అక్టోబర్ ఐదు సాయంత్రం నాలుగు గంటలకు స్టీల్ ప్లాంట్ కూర్మన్నపాలెం దగ్గర జరిగిన సభ కు తరలి రావాలని సిపిఎం భీమిలి జోన్లో ఆటో ప్రచారం ఉదయం 6 గంటలకు మార్కెట్ ఎనిమిది గంటలకు అంబేద్కర్ కోడల వద్ద ప్రచారం జరిగినది ఈ ప్రచార జాతాన్ని ఉద్దేశించి సిపిఎం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదం అశేష త్యాగాలతో సాధించుకున్న మణిహారం విశాఖ స్టీల్ ప్లాంట్ లక్షమందికి ఉపాధి కల్పిస్తుంది మరో 25 వేల ఉద్యోగాలు అవకాశం ఉంది విశాఖ ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుంది మూడు లక్షల కోట్ల ఆస్తి కలిగి ఉంది ప్లాంట్ ఏర్పాటుకు కేంద్రం 4980 కోట్లు పెట్టుబడి పెడితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు 54 వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చింది ఈ బంగారు బాతును కేంద్రం బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్లకు అమ్మకానికి పెట్టింది ఈ ప్రజా ద్రోహి నిర్ణయాన్ని వ్యతిరేకంగా ఉక్కు సంకల్పంతో స్టీల్ ప్లాంట్ కార్మికులు కార్మిక సంఘాలు 950 రోజులు పైగా పోరాడుతున్నారు ప్రజలు అండగా ఉన్నారు కాపాడవలసిన అధికార వైసిపి ప్రతిపక్షం తెలుగుదేశం అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న జనసేన పార్టీలు మోడీ ముందు గొంతు ఇప్పటిలేదు ద్రోహం చేస్తున్న బిజెపిని వదిలేసి అధికార యావతో తమలో తాము కలహించుకుంటున్నాయి మోడీ ప్రభుత్వానికి కావలసింది ఇదే దీంతో స్టీల్ ప్లాంట్ నష్టాల్లోకి నెట్టి అమ్మేయాలని కుట్రలో ఉంది దీన్ని సి పి ఎం అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి ఇందులో భాగంగానే రేపు జరిగే బహిరంగ సభకు సి పి యం ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారు హాజరవుతున్నారు కావున ప్రజలందరూ పెద్ద ఎత్తిన తరలి రావాలని సభని జయప్రదం చేయాలని విజ్ఞప్తి.

## నరసరావుపేటలో డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో 22వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి)టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ క్లస్టర్ 9 కొట్ట కిరణ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నరసరావుపేటలో 22వ రోజు రిలే నిరాహార దీక్ష కూర్చున్న క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జులు బూత్ ఇన్చార్జిలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.దీక్షలో కూర్చున్న వారికి పూలమాలవేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు , వేములపల్లి వెంకట నరసయ్య , వాసిరెడ్డి రవీంద్ర , వేల్పుల సింహాద్రి యాదవ్ , నల్లపాటి రామచంద్ర ప్రసాద్ , మన్ననే షరీఫ్ .దీక్ష శిబిరంలో డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అక్రమంగా లక్షల కోట్లు సంపాదిస్తున్నాడు అని అన్నారు. నరసరావుపేటలో జరుగుతున్న అన్ని మాఫియాలు జరుగుతున్నాయి అని అన్నారు అనంతరం గోనుగుంట్ల కోటేశ్వరరావు , రావెళ్ల సత్యనారాయణ , మేదరమెట్ల శేషగిరిరావు, షేక్ మీరావలి,షేక్ షరీఫ్ , వాసిరెడ్డి రవి , దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారుఈకార్యక్రమంలోవేములపల్లి వెంకటనరసయ్య. వేల్పులసింహాద్రియాదవ్. నల్లపాటి రామచంద్రప్రసాద్. కొట్టకిరణ్. కొల్లిబ్రహ్మయ్య. వాసిరెడ్డిరవి. మన్నానుషరీఫ్. కుమార్. పొనుగోటిశ్రీనివాసరావు. గూడూరి.శేఖర్.ఖలీల్. సూర్యనారాయణ. నరహరి. జాగార్లమూడి. హనుమంతరావు. కుంపటిరవి. అబ్బురి శ్రీనివాసరావు. యలమండవసంత.గొట్టిపాటి జనార్ధన్. ఇండ్లమూరి రామారావు. జగ్గయ్య.సురేష్.ఉమర్. తిరుమలకొండనరసింహారావు. కోటహనుమాప్రసాద్. మబు.రాఫీ. దుర్గగణేష్.బాబ్జి. పెండ్యాలఅప్పారావు. జల్లపల్లిశేషమ్మ. పోపూరివిజయలక్ష్మి. కనుమూరిలక్ష్మి. ఉడతారాజ్యలక్ష్మి.శారద. మస్తాన్బి.అనిల్ రాజు. మరియు క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇంచార్జిలు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారుల పనితీరును ప్రశ్నించిన సుధా రెడ్డి



తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, ఎర్రవారిపాలెం మండలం అక్టోబర్ 04 (ప్రజాపాలన న్యూస్): చిత్తూరు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు మరియు చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి రెడ్డి ఎర్రవారిపాలెం మండలం చింతగుంట పంచాయతీలో పర్యటించారు. అక్కడ ప్రజలు చిన్నబయలు హరిజనవాడలో సమస్యలు పులివర్తి సుధా రెడ్డి దృష్టికి గ్రామస్థులు తీసుకు వచ్చారు. ఊరిలో కరెంటు స్తంభం లేకుండా గత తొమ్మిదిని నెలల ఇబ్బంది పడుతున్నామని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదని ఆమెకు తెలియజేశారు. విద్యుత్ అధికారులు కర్రతో విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారని దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన కరెంటు స్తంభం చూసి గ్రామస్తులు ఆశ్చర్యపోయారు. గత తొమ్మిది నెలలుగా కట్టిపైనే కరెంటు వైర్లు ఉండడంతో గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారు. అధికారుల పనితీరును సుధా రెడ్డి ప్రశ్నించారు.

## బార్ అసోసియేషన్ లో సభ్యులుగా వేల్పుల రవికు మార్ పుత్రిక స్వర్ణ పద్మ తేజ నమోదు



నందిగామ అక్టోబర్ 4 ప్రజా పాలన ప్రతినిధి:జగ్గయ్య పేట నియోజకవర్గ వైయస్సార్సీపి రాష్ట్ర సీనియర్ నా యకులు, పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి రవికుమార్ దంపతు ల కుమార్తె చిరంజీవి వేల్పుల స్వర్ణ పద్మ తేజ కృష్ణా యూనివర్సిటీ నుండి లా గ్రాడ్యుయేట్ లో ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత పొంది, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు న్యా యవాదిగా నమోదు అయ్యి అయ బుధవారం నంది గామ బార్ అసోసియేషన్ నందు న్యాయవాది సభ్య లుగా నమోదు చేసుకొని యున్నారు.ఆమెకి సభ్యత్వ రసీదును సెక్రెటరీ పి ప్రకాష్ అందజేశారు ఈ కార్యక్ర మంలో చిరంజీవి వేల్పుల స్వర్ణ పద్మ తేజను అభినం దించి,శుభాకాంక్షలు తెలియజేసిన ఎక్కిరాల హను మంతరావు న్యాయవాది, శ్రీ దాదా హుస్సేన్ న్యాయ వాది, జిల్లేపల్లి రంగారావు న్యాయవాది, బొమ్మిశెట్టి ఫణి కుమార్ న్యాయవాది తదితరులు పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమం




ప్రజా పాలన న్యూస్. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురు కుప్పం మండలం కొమరగుంట గ్రామంలో ఈరోజు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అధికారులు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ద్రాక్షాయని, ఎంపీటీసీ ముని చంద్రారెడ్డి ఎంపీటీసీ చంద్ర రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి ప్రభుత్వం ఎన్నడూ లేదని ఇక్కడ వచ్చేసి ఉన్నటువంటి ప్రజలకు గ్రామస్తులకు లేసారు రాబోయే రోజుల్లో కూడా మన జగనన్న ముఖ్యమంత్రి కావాలని మీరందరూ ఆశీస్సులు కావాలని కోరుతున్నాను. ఇటువంటి నాయకుడు వస్తే మీరు ఎంతో అభివృద్ధి చెందుతారు ఈ విధంగా మన మండలము ఊరి అభివృద్ధి చెందుతుంది. రాబోయే ఎన్నికల్లో కూడా మన జగనన్న వస్తే నీకు ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కారం అవుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో సుధాకర్ రావు, ఈవోపీఆర్డి పురుషోత్తం, మండల ఆరోగ్యశాఖ అధికారి సురేఖ, డిడిఓ కుమార్, సచివాలయ కన్వీనర్ జగదీష్ రెడ్డి. గ్రామస్తులు ఏఎన్ఎం, నర్సులు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 22వ వార్డులో పోస్ట్ కార్డు ఉద్యమం



నరసాపురం, అక్టోబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అనే నినాదంతో నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తలపెట్టిన పోస్టుకార్డు ఉద్యమంలో భాగంగా పట్టణం 22 వ వార్డు కొత్త కాలనీలో బుధవారం తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ భారత లక్ష్మణ్, చల్లా నాగరాజు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడుకు మద్దతుగా చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమంలో పలువురు వార్డు ప్రజలు పాల్గొని రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్లకు తపాలా ద్వారా పోస్ట్ కార్డులు పంపి నిరసన తెలిపారు.

## తిరుమల కళాశాలలో అవగాహన సదస్సు



పల్నాడు జిల్లా .నరసరావుపేట రూరల్ .అక్టోబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి.): తిరుమల కళాశాలలో ఎడ్యుకేషన్ సాఫ్ట్వేర్ మరియు యాంటీవైరస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటిలిజెన్సీ డిఎస్పి జే. లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సమాజం పట్ల మనలో దాగి ఉన్నటువంటి నైపుణ్యాన్ని ఏ విధంగా వ్యక్తపరచాలో విద్య నభ్యసించే పద్ధతులను వాటిని ఎలా చూసుకోవాలి ఆని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ వైవి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ఏ విధంగా మెలగాలో, దేశానికి ఏ విధంగా సేవ చేయాలో దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి: అట్లూరి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 4 (ప్రజా పాలన ప్రతినిధి): ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ గెస్ట్ హౌస్ లో మాజీ ముఖ్యమంత్రివర్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసిన భారత జాతీయ దళిత క్రైస్తవ ఫోరం ఆధ్వర్యంలో ప్రోగ్రాం కన్వీనర్ అట్లూరి విజయ్ కుమార్ నాయకత్వంలో కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఈ కలయిక ముఖ్య ఉద్దేశం దేశంలో ఉన్నటువంటి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధాని అయినటువంటి న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పార్లమెంటు ముందు ఈనెల 18వ తారీకున దీక్ష చేపట్టడం జరుగుతుంది క్రైస్తవ హక్కుల కోసం, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ, బిసి హక్కుల కోసం ఏకం కావాలని క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని పలు రాష్ట్రాలు అసెంబ్లీలు తీర్మానం చేసి కేంద్రానికి పంపించగా బిజెపి ప్రభుత్వం ఇప్పటికీ కాలయాపన చేస్తూ దళితుల్ని పట్టించుకోకుండా దళితులను తుంగలో దక్కే ప్రయత్నం చేస్తూ ఉన్న విషయాన్ని ఈ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వారికి తెలియజేయడం జరిగింది . ఈ విషయమై కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ నుంచి తెలంగాణ నుంచి మా వంతు కృషి సహాయ సహకారాలు క్రైస్తవులకు , క్రైస్తవ ఇతరులకు అండగా ఉంటామని మీరు చెప్పిన ఈ విషయాలపై మా యొక్క అధిష్టానానికి తెలియజేసి త్వరితగతిన న్యాయం జరిగేలాగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది అంతేకాక ఈ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ని కలిసి పై విషయమై విన్నవించగా వారు కూడా సానుకూలంగా స్పందించి క్రైస్తవులకు అండగా ఎస్సీలకు అండగా ఏదైతే క్రైస్తవులు ఎస్సీ హోదా కావాలనుకుంటున్నారో వారి యొక్క విన్నపాన్ని మా యొక్క అధిష్టానానికి తెలియచేసి మీ యొక్క సమస్యను త్వరగా పరిష్కారం చేసే దిశగా మేము ప్రయత్నం చేస్తామని పురందేశ్వరి మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో ఉన్న రెవరెండ్ ఫాదర్స్, దళిత ఉద్యమ నేతలు మరియు పలనాడు జిల్లా, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల ధర్మారావు , జెల్ది మోజేష్ , పల్లపు శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యానికి సంకెళ్లు



నరసాపురం అక్టోబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) : వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అవినీతిని ప్రశ్నించిన ప్రజలు, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించి జైళ్ళకు పంపుతూ ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేశారని నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు తీవ్రంగా విమర్శించారు. తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 24 వ రోజు బుధవారం తెదేపా సీనియర్ నాయకుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడు తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పార్టీ నాయకులు, మహిళా నేతలతో కలిసి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ముందుగా కొవ్వలి రామ్మోహన్ నాయుడు తన నివాసం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి స్థానిక శివాలయం సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లోని నిరాహార దీక్ష శిబిరానికి చేరుకొని చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ నాయకులతో కలసి చేతులకు సంకెళ్లు ధరించి పెల్లి నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని ప్రజలు తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించలేని దుర్మార్గ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని వారు తీవ్రంగా విమర్శించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించి జైళ్ళకు పంపి ఎన్నికల్లో సులభంగా గెలవాలని కుట్రలు పన్నారని దీనిని ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో వైసీపీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. తమ అధినేత చంద్రబాబు నాయుడుకు సుప్రీంకోర్టులో తగిన న్యాయం జరిగి త్వరలోనే జైలు నుంచి విడుదలై కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జక్కం శ్రీమన్నారాయణ, గుబ్బల నాగరాజు, కాగిత వెంకటేశ్వరరావు, సంధి నరసింహారావు, కొల్లు పెద్దిరాజు, బర్రె మురళి, జోగి పండు, బళ్ళ శ్రీను, కత్తిమండ ముత్యాలరావు, నందా రామకృష్ణ కుడిపూడి వెంకట్రావు, కడిమి శివకుమార్, మల్లాడి సత్యనారాయణ, కొప్పిరెడ్డి నాగు, సంకు భాస్కర నాయుడు, పాల రాంబాబు, దొంగ రామలక్ష్మి గూడూరు నాని కనకదుర్గ, గుడాల సునీత, సావిత్రి, బస్వాని నాగమణి, ఎం లక్ష్మి, కె శ్రీదేవి, బస్వాని మిస్సమ్మ, యర్రంశెట్టి నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, జయరాం, గుత్తుల రాధాకృష్ణ, రేవు పద్మారావు, కౌరు శ్రీనివాసరావు, వరలక్ష్మి, ఏసురాజు, గోపాలకృష్ణ, ప్రసాదు, నాగేశ్వరరావు, మూలాస్వామి, ఎం ప్రసాదు, చల్లా రామకృష్ణ, వడ్డే శివకృష్ణ, జక్కంశెట్టి బాలాజీ, చెల్లుబోయిన వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురైన కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటాము.



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి.): పిడుగు పాటుకు మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించిన. బాధిత కుటుంబాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం అందచేసిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .పల్నాడు జిల్లా /చిలకలూరిపేట / బుదవారం నరసరావుపేట నియోజకవర్గంలో తీరని విషాదం చోటు చేసుకున్నది. 03-04-2023 అనగా మంగళవారం రోజు మధ్యాహ్నం పిడుగుపాటు కారణంగా చిలకలూరిపేట మండలం పరిధిలోని నరసరావుపేట పట్టణంలోని ఇస్లాంపేట వెంగళరెడ్డి కాలనీ చెందిన యువకుడు అమీర్ (28) కాగా రావిపాడు గ్రామానికి చెందిన ఏ. ఆరోగ్యం (50) వేరు వేరు ప్రాంతాలకు చెందిన వాళ్లు చిలకలూరిపేట నుండి నరసరావుపేట వస్తుండగా మార్గమధ్యంలో వర్షం రావడంతో చెట్టు కింద వెళ్లడంతో పిడుగు పడి అక్కడికక్కడే అమీర్ మరియు ఆరోగ్యం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మృతి చెందిన వారి ఇంటికి వెళ్లి పిడుగు కారణమై మృతి చెందిన వారి భౌతిక దేహాలకు నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు అందజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకండి, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసాని ఇవ్వడం జరిగింది. డాక్టర్ గోపిరెడ్డి గారు మాట్లాడుతూ ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే సమయంలో మనుషులు గాని మూగజీవాలనుగా చెట్ల కిందికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పల్నాడు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పిడుగుపాటుకు గురైన కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు ఇంచార్జ మరియు గ్రామానికి చెందిన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు అక్టోబర్ 4 ప్రజా పాలన ప్రతినిధి: మం డలంలోని జుజ్జూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో జిల్లా పరిషత్ నిధులతో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక రాముతో కలిసి బుధవారం అందజేశారు. అనంతరం జుజ్జూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని.మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఆ కుటుంబం అంతా సం తోషంగా ఉంటుందని.. అందుకే జగనన్న ప్రతి ప థకం ద్వారా ఆర్థిక లబ్ధిని మహిళల ఖాతాల్లోనే జమ చేస్తున్నారని చెప్పారు. మహిళలకు పలు పథకాల ద్వారా చేయూత అందజేయడంతో పాటు వారికి స్వ యం ఉపాధి ద్వారా స్వశక్తితో ఎదగడానికి జిల్లా పరి షత్ నిధుల ద్వారా ప్రత్యేక శిక్షణ అందజేసి ఉచితం గా కుట్టు మిషన్లను కూడా జగనన్న ప్రభుత్వం పంపి ణీ చేస్తుందన్నారు మన రాష్ట్రంలోనే జగనన్న సరికొ త్త ఆలోచనలతో పరిపాలన చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడు తున్న పథకాలను, కార్యక్రమాలను ప్రజలంతా స ద్వి నియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్ర మా ల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది త దితరులు పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 4 ప్రజాపాలన ప్రతినిధిఅడవి రావులపాడు – చందర్లపాడు – పెండ్యాల గ్రామాల్లో "జగనన్న ఆరోగ్య సురక్ష" కేంద్రాలను ఎమ్మెల్యే మొం డితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూగతంలో ఎన్నడూ లే ని విధంగా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, వాలం టీర్లు ఇంటికి వచ్చి ప్రజల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీ సుకుంటున్నారని తెలిపారుప్రతి ఒక్కరికి ఏడుర కాల వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారందరికీ మెరు గైన వైద్య సేవలు అందించి మందులు అందిం చడం జరుగుతుందన్నారురాష్ట్రంలోని వైద్యరంగంలో సీఎం వైఎస్ జగన్ విశేష మార్పులు తెచ్చారని.. ఫ్యా మిలీ డాక్టర్ విధానంతో ఇప్పటికే గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని108, 104 నూ తన వాహ నాలు, ఆరోగ్యశ్రీ పథకంలో మరిన్ని జబ్బు లకు వైద్య చికిత్సలు చేర్చి పేదలకు మరింత మంచి జరిగేలా ప ని చేస్తున్నారని కొనియాడారుఈ కార్యక్ర మాల్లో స్థా నిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయ స్ఆ ర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొ న్నారు.

## ఇంటి ముంగిటకే ప్రభుత్వ పాలన: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, అక్టోబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) : ఇంటి ముంగిటకే ప్రభుత్వ పాలనను తెచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలోనే అత్యుత్తమ జన నాయకుడిగా నిలిచారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం కొణితివాడ 2 గవరపాలెంలో 40 లక్షల నిధులతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంటే ప్రజలని వారికి పూర్తిస్థాయిలో ప్రభుత్వ సేవలు అందించాలంటే ఇంటి ముంగిటకే ప్రభుత్వ పాలన తీసుకెళ్లాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ ని నియమించారని వీరందరినీ సచివాలయ వ్యవస్థకు అనుసంధానం చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమ అయ్యేవిధంగా ముఖ్యమంత్రి పాలన చేస్తున్నారని అన్నారు. ప్రజలకు అధికారులను, సిబ్బందిని మరింతగా దగ్గర చేసేందుకు సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలోనే ఒక వినూత్న పాలనతో ప్రజలకు మేలు జరిగే విధంగా పాలన చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజల ఆశీస్సులు పూర్తిగా ఉన్నాయని అన్నారు. నిత్యం కూడా ప్రజల కోసమే ఆలోచించే ప్రజానాయకుడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, 2019 ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలంతా జగన్ వైపే ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. అనంతరం సచివాలయ భవనానికి స్థలం దానంగా ఇచ్చిన దాతల కుటుంబ సభ్యులైన సభ్యులైన బీశెట్టి కోటేశ్వరరావు, శ్రీనివాసులను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు.

# రోగ నిర్ధారణతో సమగ్ర వైద్యం

## పేదల గడప వద్దకే స్పెషలిస్ట్ వైద్యులు
## ఉత్తమ విద్య, వైద్య సేవలతో పేదలకు ఆర్థిక ఉపశమనం.
## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో మంత్రి అంబటి.



దేచవరం ప్రజాపాలన :పేద వర్గాలకు అత్యంత కీలకమైన విద్యా , వైద్య రంగాలలో ఉత్తమమైన సేవలు అందించడం ద్వారా వారికి ఆర్థిక ఉపశమనం లభిస్తుందని రాష్ట్రజలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. బుధవారం నకరికల్లు మండలంలోని దేచవరం గ్రామం, ముప్పాళ్ళ మండలంలో చాగంటి వారిపాలెం గ్రామాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ముందుగా వైద్య శిబిరాన్ని పరిశీలించారు . వైద్యులతో మాట్లాడారు . వైద్య సేవలు పొందేందుకు వచ్చిన రోగులను పరామర్శించారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం పట్ల వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అయ్యా... జబ్బు వస్తే ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా ముందుగానే ఇంటికే వచ్చి పరీక్షలు నిర్వహించి, వాటికి మా ఊర్లోనే మందులు ఇచ్చి, ఇంటికి డాక్టర్లను పంపించి మా ఆరోగ్యం పట్ల జగనయ్య తీసుకుంటున్న శ్రద్ధ చాలా బాగుందని వృద్ధులు పేర్కొనడంతో మంత్రి అంబటి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆరోగ్యంపరంగా పరిపూర్ణంగా ఉండాలనేదే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ లక్ష్యమన్నారు. ఆరోగ్యవే మహాభాగ్యమని వివరించారు. వైద్య శిబిరములో అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికల్ కిట్ ను రోగులకు అందించారు. వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ వహించి ప్రజలందరికీ ఈ కార్యక్రమంతో మేలు జరిగేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో నెకరికల్లు మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు భవనం రాఘవరెడ్డి, ఎంపీపీ, జడ్పిటిసి ఇతర ప్రజాప్రతినిధులు, వైద్య బృందం, మండల అధికారులు, ముప్పాళ్ళ మండలంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు నక్క శ్రీను, ఎంపీపీ, జడ్పీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు, వైద్య బృందం, జేసిఎస్ మండల ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కూలీ సంఘం పోరాటంలో భాగంగా దిగివచ్చిన పోలవరం అధికారులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా జగ్గంపేట గోకవరం రోడ్డులో పోలవరం కాలువ గట్టు ఆక్రమణకు గురవుతుందని,కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని రైతు కూలీ సంఘం నిన్న MRO ఆఫీస్ వద్ద ఆందోళన చేయగా ఈరోజు పోలవరం సంబంధిత అధికారులు జగ్గంపేట విచ్చేసి కబ్జాకు గురైన పోలవరం గట్టును పరిశీలించడం జరిగింది. లిఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ పోలవరం కాలువ కబ్జాకు గురైందని, మట్టి కొట్లాడి రూపాయలకు మట్టి మాఫియా అమ్మి వేసుకుంటున్నారని, అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, పోలవరం అధికారులకు వివరించడం జరిగింది. లిపోలవరం కాలువ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని పోలవరం అధికారులు తెలపడం జరిగిందిలి.పోలవరం కాలువ మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని అలాగే కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కర్నాకుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో PDSU విజృంభన జిల్లా కార్యదర్శి కడితి సతీష్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పని చేసిన ప్రతి జాబ్ కార్డు కి 100 రోజులు పని దినాలు కలిపించాలి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం లోని అంజిమెడు పంచాయతిలో జరుగుతున్న పర్క్యూలేషన్ పాండ్ పనులను తనిఖీ చేసి పూడిక తీయడం వలన రైతులకు నీరు సమృద్ధిగా అందుతుందని, బోర్లలో నీటి మట్టం పెరుగుతుందని,అదనపు భూమి సాగులోకి వస్తుందని తెలియజేశారు పని చేసిన ప్రతి జాబ్ కార్డు కి 100 రోజులు పని దినాలు కలిపించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా శ్రీనివాస ప్రసాద్ ఆదేశించారు ప్రతీ రోజూ 272రూపాయలు కూలీ పొందేటట్లు వేతన దారులు పనులూ చేయాలని కోరారు అదేవిధంగా %చీవీమీ% యాప్ లో కూలీలు రెండు పూటలా పనులు చేస్తున్నపుడు అటెండెన్స్ పనులు వద్ద ఫోటోలు అప్లోడ్ చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు లకు సూచించారు . అదే విధంగా కూలీలు ప్రతీ రోజూ పని చేసే దగ్గరికి జాబ్ కార్డులు తీసుకుని వచ్చి వివరాలు నమోదు చేయాలని ప్రతీ పని దగ్గర వర్క్ సైట్ బోర్డులను ఏర్పాటు చేయాలని వర్క్ ఫైల్స్ లో 14 అంశాలు 100 శాతం ఫైల్ లలో ఉండాలని 7 రిజిస్టర్ లు 100 శాతం అప్డేట్ చేయాలని, ప్రతీ పంచాయతిలో కనీసము 3 గురు రైతుల వద్ద ఉపాధి హామీ పథకం ద్వార మునగ తోటలు సాగు చేయాలని ఆదేశించారు

## ఎస్సీ,ఎస్టీ,బీసీ, ముస్లిం మైనారిటీల,సంక్షేమానికి ఎనలేని కృషి చేసిన సంక్షేమ సారధి చంద్రబాబునాయుడు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 4 (ప్రజా పాలన ప్రతినిధి.): టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ నరసరావుపేట పట్టణం 7వ వార్డు వెంకటరెడ్డి నగర్ నందు ఇంటింటికి తిరిగి లిబాబుతో నేనులి కరపత్రాలు పంపిణీ చేసిన నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు. డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ దేశ రాజకీయాలను మార్చిన ఘనుడు చంద్రబాబు అని రాష్ట్ర రాజకీయాలలో తిరుగు లేని చరిత్ర సృష్టించిన మహా నాయకుడు చంద్రబాబు నీ స్కిల్ డెవలప్మెంట్ అనే స్కీం తెచ్చిన మహానాయకుడునీ అరెస్టు చేశారు పనికిమాలిన ఆరోపణలతో చంద్రన్నకు మచ్చ తేవాలని చూస్తున్నారు జైల్లో ఉంచిన తొణకని నాయకుడు చంద్రబాబు గారు అని అన్నారు విజన్ 2020 అంటే నవ్విన వారే ఇప్పుడు ఆశ్చర్యపోతున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, పాల్గొన్నారు.

## చంద్రబాబు కడిగిన ముత్యంల బయటికి వస్తారు: జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 4: చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా జగ్గంపేటలో నియోజవర్గ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై పాస్టర్స్ అందరికీ నల్ల కండువాలు వేసి అధ్యక్షులు అనంతరం దైవ సేవకులు అందరూసిలువలు పట్టుకుని చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసులన్నీ తొలగిపోవాలని సత్య శీలుడుగా బయటికి రావాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత 25 రోజులుగా జగ్గంపేట నియోజకవర్గంలో ఏదో ఒక కార్యక్రమంతో చంద్రబాబుకు మద్దతుగా పోరాడుతున్నామని ఈ రోజు ఆ ప్రభు యొక్క ప్రతినిధులు దైవజనులు ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతు తెలియజేసిన ప్రతి ఒక్కరికి వందనాలు తెలియజేశారు.ఆ ప్రభువు దిన జనుల కోసం పోరాడిన ఆయనకు సిలువ వేసిన ఆనాటి నియంతలు సైకోలు అని ఆయనను ఎన్ని చిత్రహింసలకు గురిచేసిన ఆయన భగవంతుడిగా ప్రపంచ మానవాళిని కాపాడుతున్నారని అన్నారు. చంద్రబాబు నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపటానికి స్కిల్ డెవలప్మెంట్ తీసుకొచ్చి రెండు లక్షల 31 వేల మందికి ఉద్యోగాలు వచ్చే విధంగా చేస్తే అందులో అవినీతి జరిగిందని చంద్రబాబును అరెస్టు చేయడం ఆ ధర్మమని అన్యాయమని పాస్టర్ లందరూ ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. ఆ ప్రభు ఆశీస్సులతో ఆయన సత్య శీలుడుగా బయటకు వచ్చి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, వెలిశెట్టి శ్రీనివాసరావు, రేఖ బుల్లి రాజు, వెలిశెట్టి బుజ్జి, పాస్టర్ స్ వెలిశెట్టి రాంబాబు, ఎస్ వి ప్రసాద్, కుంచె రామకృష్ణ, సజ్జ డేవిడ్ రాజ్, మోర్తా డేవిడ్ రాజ్, బి రాజు, విజయ్ కుమార్, కే సతీష్ బాబు, ఎం యోబు, మహిమ రాజు, ఎం. అనిల్ కుమార్, వడ్డే నాని పాల్, వడ్డే క్రిస్టియన్ బాబు, ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## "జగనన్న ఆరోగ్య సురక్ష... ప్రజల ఆరోగ్య సమస్యలను తీర్చేది
### నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట. అక్టోబర్ 4 (ప్రజా పాలన ప్రతినిధి.): ప్రజలకు నేరుగా ఆరోగ్య అవసరాలు తీర్చే జగనన్న ఆరోగ్య సురక్ష అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలో "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .బుధవారం నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో హెల్త్ సెంటర్ వద్ద "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మరియు పథకాలు ప్రజలకు అందించిన మన జగనన్న ఈ రోజు రాష్ట్ర ప్రజల ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడి ప్రకారం ఆరోగ్య శ్రీ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎన్నో నిధులను ప్రజలకు అందించడం జరిగింది. ఇప్పుడు ప్రజలకు నేరుగా ఆరోగ్య అవసరాలు తీర్చే ప్రయత్నం ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది.మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కరోనా మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రజల ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే, అయినా ఆ సమయంలో మన రాష్ట్రంలో వైద్యం సకాలంలో ప్రజలకు అందేలా చర్యలు తీసుకున్న మన జగనన్న కు మనం ధన్యవాదాలు చెప్పవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇప్పుడు మరింత ముందుకు వచ్చి ప్రతీ ఇంటికి వచ్చి మన ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 7 ఆరోగ్య సేవలను మన ఇంటి దగ్గరే అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఈ "జగనన్న ఆరోగ్య సురక్ష " కార్యక్రమం అందరూ ప్రత్యేకముగా మన రూరల్ నియోజకవర్గం ప్రజలు ఉపయోగించుకుని ప్రజలకు అవగాహన కల్పించాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండలం ముఖ్య నాయకులు, ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు వివిధ శాఖల ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్లూరి వారి పాలెం గ్రామ మాజీ ఎంపీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట అక్టోబర్ 4 ప్రజాపాలన ప్రతినిధి.): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్లూరివారిపాలెం గ్రామ మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ. నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ మాజీ ఎంపీటీసీ కుంచాల యలమయ్య కుటుంబాన్ని బుదవారం నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. పెట్లూరివారిపాలెం గ్రామ మాజీ ఎంపీటీసీ కుంచాల యలమయ్య మృతి చెందిన పార్థవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యలమయ్య కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో!తిరువూరు కార్యక్రమం జయప్రదం చేయండి:
### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పుష్పరాజ్



నందిగామ అక్టోబర్ 4 ప్రజాపాలన ప్రతినిధితిరువూ రు నియోజకవర్గంలో ఈనెల 16వ, తేది జరిగే బహి రంగ సభ కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చ లకూర పుష్పరాజు జిల్లా అధ్యక్షులు గంగవరపు దేవా తో కలిసి నందిగామ ని యోజకవర్గం కార్యాలయంలో బుధవారం విడుదల చేశారు.తిరువూరు నియోజకవర్గంలో రానున్న ఎన్ని కల్లో బహుజన సమాజ్ పార్టీ గెలుపుని కాంక్షిస్తూ రా ష్ట్ర అధికార ప్రతినిధి, తిరువూరు నియోజకవర్గం ఇంచార్జి లక్కెపోగు వందన్ కుమార్ ఆధ్వర్యంలో తి రువూరులో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పు ష్పరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగం గా జిల్లా అధ్యక్షులు గంగవరపు దేవామాట్లాడుతూ , పార్టీ ని నియోజకవర్గంలో పార్టీని పోలింగ్ బూత్ స్థా యి వరకు పటిష్టంగా నిర్మాణం చేసి రానున్న ఎన్ని క ల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలును కోరారు.ఈకార్యక్రమం లో జిల్లా ఇంచార్జి దాసరి కృష్ణ, నియోజకవర్గం అధ్యక్షులు దున్న కోటేశ్వరరావు, జి ల్లా నాయకులు గుర్రాల సత్యం తదితరులు పాల్గొ న్నారు.

## 457 రోజులుగా పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట అక్టోబర్ 4 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలో గత 457 రోజులుగాపేదవారికి ఆహారాన్ని అం దించే గొప్ప ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ పిలుపు మే రకు ఏర్పడిన అన్నా క్యాంటీన్ ను మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో కొనసా గిస్తూ పేదలకు ఆహారాన్ని అందిస్తూ వస్తున్నారు అదే క్రమంలో బుధవారం రోజు కూడా అన్న క్యాంటీన్ కొ నసాగించి పలువురు పేదలకు అన్నదానాన్ని గావిం చారు బుధవారం రోజు టిడిపి జాతీయ కోశాధి కా రి,నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నా క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పా టు చేశారుఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం చిన్నబా బు ముల్లంగి రామకృష్ణారెడ్డి, కట్టా వెంకట నరసింహా రావు, మైనేని రాధాకృష్ణ, అట్లూరి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మారే పల్లి శౌరి, కేళి నాగేశ్వరరావు, సిమ్మసర్తి వెంకటేశ్వర్లు, పితాని శ్రీనాథ్, వెంకయ్య,మరియు ఎస్.ఎల్టి.స్టాప్ పా ల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ యే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష

చీరాల, అక్టోబర్ 04, ప్రజా పాలన : సంపూర్ణ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ యే లక్ష్యంగా, ప్రజారోగ్య మే ధ్యేయంగా ప్రవేశపెట్టిన అ త్యద్భుతమైన పథకం జగనన్న ఆరోగ్య సురక్ష అని, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇం చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు.చీరాల మండలం, గవినివారిపాలెం -1 సచివాల య పరిధిలో, జరి గిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో, ఇంచార్జీ కరణం వెంకటేష్ పా ల్గొన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాస రావు, వైసిపి చీరాల మండలం అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, ఆర్.బి.కె. చైర్మన్ కావూరి రమణా రెడ్డి, జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషల్ ఆఫీసర్ షేక్ సత్తార్, తహసీల్దార్ ప్రభాకర రావు, ఎంపీడీఓ నేతాజీ, ఏపీ ఎం సుబ్బారావు, మెడికల్ ఆఫీ సర్ శ్రీదేవి, చీరాల మండలం జేసీఎస్ ఇంచార్జీ బుర్ల సాంబశి వరావు, నాదెండ్ల కోటేశ్వరరా వు, గవిని సాంబయ్య, గవిని కోటేశ్వరరావు, గవిని ప్రసాద్, దబ్బకూటి శ్రీను, పిట్టు నాగ రాజు, వాస చిన్న, పర్వతనేని శ్రీను, బండారు జ్వాల, ముచ్చు దేవేంద్ర, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ‘భగవంత్ కేసరి’ సెకండ్ సాంగ్ రిలీజ్ టైం ఫిక్స్

నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా యువ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరెక్కుతున్న లేటెస్ట్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ భగవంత్ కేసరి. ఈ మూవీ పై ప్రారంభం నాటి నుండి నందమూరి ఫ్యాన్స్ తో పాటు నార్మల్ ఆడియన్స్ లో కూడా భారీ అంచనాలు ఉన్నాయి. శ్రీలీల ఒక కీలక పాత్ర పోషిస్తున్న ఈమూవీలో బాలీవుడ్ నటుడు అర్జున్ రామ్ పాల్ విలన్ గా కనిపించనుండగా దీనిని భారీ వ్యయంతో షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై హరీష్ పెద్ది, సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఇక ఇప్పటికే ఈ మూవీ నుండి విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ తో పాటు ఫస్ట్ సాంగ్ అందరినీ ఆకట్టుకోగా రేపు ఉయ్యాలా ఉయ్యాలా అనే పల్లవితో సాగె సాంగ్ ని విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. కాగా ఈ సాంగ్ ని రేపు సాయంత్రం 5 గం. ల 3 ని. లకు విడుదల చేస్తున్నట్లు కొద్దిసేపటి క్రితం మేకర్స్ అనౌన్స్ చేసారు. తన మార్క్ ఎంటర్టైన్మెంట్ తో పాటు బాలకృష్ణ గారి మార్క్ యాక్షన్ అంశాలు అన్ని కలగలిపి తెరకెక్కుతున్న భగవంత్ కేసరి అక్టోబర్ 19న విడుదల తర్వాత మంచి సక్సెస్ సొంతం చేసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు దర్శకుడు అనిల్ రావిపూడి.





## నాని రెమ్యునరేషన్ లెక్క.. మరీ ఈ లెవెల్లోనా

నేచురల్ స్టార్ నాని దసరా సినిమా బ్లాక్ బస్టర్ తో తన ఇమేజ్ ని అమాంతం పెంచేసుకున్నారు. దసరా మూవీ ఏకంగా వంద కోట్ల క్లబ్ హీరోగా నానిని మార్చేసింది. సినిమా సినిమాకి వేరియేషన్ చూపించే నాని ప్రస్తుతం హాయ్ నాన్న మూవీతో ప్రేక్షకుల ముందుకి రావడానికి సిద్ధం అవుతున్నాడు. శౌర్యువ్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా హాయ్ నాన్న సినిమాలో నటిస్తోంది. దసరా మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో నాని రెమ్యునరేషన్ అమాంతం పెంచేశారు. హాయ్ నాన్న చిత్రానికి ఏకంగా 22 కోట్ల వరకు రెమ్యునరేషన్ గా తీసుకున్నారంట. నెక్స్ట్ డివివి దానయ్య నిర్మాణంలో వివేక్ ఆత్రేయతో మూవీకి కమిట్ అయ్యారు. అలాగే శ్రీనివాన్ చిట్టూరి నిర్మాణంలో కోలీవుడ్ దర్శకుడు శిబితో ఒక సినిమా కన్ఫర్మ్ అయ్యింది. ఈ సినిమాల కోసం ఏకంగా 25 కోట్ల వరకు నాని ఛార్జ్ చేస్తున్నారంట. రెమ్యునరేషన్ ఎక్కువైనా నాని మార్కెట్ ని దృష్టిలో ఉంచుకొని ఇంత పెద్ద మొత్తం ఇవ్వడానికి నిర్మాతలు కూడా సిద్ధంగానే ఉన్నారని తెలుస్తోంది. నానితో సినిమా అంటే 50 కోట్ల బిజినెస్ గ్యారెంటీగా వస్తుంది. మూవీ సూపర్ హిట్ అయితే కలెక్షన్స్ వంద కోట్లకి సమీపిస్తాయి. ఈ బిజినెస్ లెక్కలు చూసుకునే నానికి ఉన్న డిమాండ్ బట్టి 25 కోట్ల రెమ్యునరేషన్ ఇవ్వడానికి నిర్మాతలు ముందుకి వస్తున్నారు హాయ్ నాన్న హిట్ పడితే మరింతగా రెమ్యునరేషన్ పెరిగిన ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. టైర్ 2 హీరోలలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటున్న స్టార్ గా ఇప్పుడు నాని టాప్ లో ఉన్నారు. ఇలాగే వరుస సక్సెస్ లు పడితే కచ్చితంగా టైర్ 1 హీరోల జాబితాలోకి నేచురల్ స్టార్ వెళ్ళిపోయే అవకాశం ఉందని



చెప్పొచ్చు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని చేయబోయే సినిమా యాక్షన్ బ్యాక్ డ్రాప్ అని తెలుస్తోంది. అలాగే శిబి దర్శకత్వంలో చేయబోయే మూవీ మాత్రం అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైన్మెంట్ తో ఉంటుందని సమాచారం.

## కన్ఫ్యూజన్ లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఫ్యాన్స్ ?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పొలిటికల్ యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ గేమ్ ఛేంజర్. ఈ మూవీ పై చరణ్ ఫ్యాన్స్ తో పాటు నార్మల్ ఆడియన్స్ లో కూడా మంచి అంచనాలు ఉన్నాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని దిల్ రాజు నిర్మిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నారు.ప్రస్తుతం వేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకి వచ్చే ఛాన్స్ ఉందని ఇటీవల కొన్నాళ్లుగా వార్తలు వచ్చాయి. అయితే గేమ్ ఛేంజర్ 2024 లో వచ్చే ఛాన్స్ లేదని తాజాగా న్యూస్ వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. దానికి కారణం ప్రస్తుతం మరోవైపు కమల్ తో చేస్తున్న భారతీయుడు 2 తో పాటు దానికి సీక్వెల్ గా భారతీయుడు 3 ని కూడా శంకర్ తెరకెక్కించనున్నారని వార్తలు వచ్చాయి. ఆ కారణంగానే గేమ్ ఛేంజర్ వచ్చే ఏడాది కూడా రాదని టాక్.మొత్తంగా అసలు తమ హీరో యొక్క సినిమా విషయంలో ఏమి జరుగుతుందో తెలియడం లేదని, అలానే గేమ్ ఛేంజర్ రిలీజ్ పై మేకర్స్ ఇకనైనా క్లారిటీ ఇస్తే బాగుంటుందని, అప్పటివరకు మాకు ఈ కన్ఫ్యూజన్ తప్పదని పలువురు రామ్ చరణ్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో నిరాశతో కామెంట్స్ చేస్తున్నారు. మరి దీని పై గేమ్ ఛేంజర్ మేకర్స్ ఏవిధంగా స్పందిస్తారో చూడాలి.

## సూర్య కెరీర్ ను మార్చబోయే సినిమా

సౌత్ ఇండియన్ స్టార్ యాక్టర్ సూర్య బాలీవుడ్ లోకి డెబ్యూ ఇవ్వడానికి రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రముఖ దర్శకుడు రాకేశ్ ఓం ప్రకాశ్ మెహ్రా కర్ణ మూవీని సూర్యతో చేయాలని ప్లాన్ చేస్తున్నారంట. మహాభారతంలో కర్ణుడి పాత్రకి ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. అందుకే ఆ పాత్ర దృక్కోణం నుంచి మహాభారతం కథని చెప్పడంతో పాటుగా, కర్ణుడి జీవిత వృత్తాంతం కూడా మూవీలో ఆవిష్కరించనున్నట్లు తెలుస్తోంది. ఆనంద్ నీలకంఠన్ కర్ణ స్క్రిప్ట్ సిద్ధం చేశారని తెలుస్తోంది. ఇప్పటికే ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించడానికి ముందుకొచ్చింది. కర్ణుడి పాత్రకి సూర్య కరెక్ట్ గా న్యాయం చేస్తారని రాకేష్ ఓం ప్రకాష్ అతనిని సంప్రదించడం, కథని కూడా పలుమార్లు నేరేట్ చేయడం



జరిగిందని సమాచారం. ఈ చిత్రం కోసం అన్ని భాషల నుంచి నటీనటులని ఎంపిక చేయనున్నారంట. మూవీ కోసం ఏకంగా 500 కోట్ల వరకు బడ్జెట్ ఖర్చు పెట్టనున్నారని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. వీలైనన్ని ఎక్కువ భాషలలో కర్ణ మూవీని తెరకెక్కించే ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం సూర్య శివ దర్శకత్వంలో కంగువ మూవీ చేస్తున్నారు. సుమారు 300 కోట్ల బడ్జెట్ తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. దీని తర్వాత సుధా కొంగర తో ఒక సినిమా చేయడానికి సూర్య కమిట్ అయ్యారు. అలాగే వాడివాసల్ దర్శకత్వంలో కూడా ఒక ప్రాజెక్ట్ చేయనున్నారు. అయితే కర్ణ మూవీ షూటింగ్ 2024 జులైలో ప్రారంభించనున్నారని తెలుస్తోంది. అంటే కర్ణ కంప్లీట్ చేసిన తర్వాతనే ఇంకా ఏ మూవీ అయిన సూర్య చేయాల్సి ఉంటుంది. సూర్య కోలీవుడ్ కి చెందిన యాక్టర్ అయిన ఇప్పటికే పాన్ ఇండియా లెవల్ లో ఇమేజ్ ని బిల్డ్ చేసుకున్నారు. అందుకే కర్ణ పాత్రకి సూర్యనే కరెక్ట్అని రాకేష్ ఓం ప్రకాష్ అతన్ని ఫైనల్ చేసినట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. మరో వైపు విక్రమ్ హీరోగా సూర్యపుత్ర మహావీర్ కర్ణ అనే మరో ప్రాజెక్ట్ కూడా సిద్ధం అవుతోంది. ఆర్.ఎస్.విమల్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కనుంది. విక్రమ్ పై గతంలో ఈ మూవీ టెస్ట్ షూట్ కూడా జరిగింది. త్వరలో పూర్తిస్థాయిలో షూటింగ్ స్టార్ట్ చేస్తారనే టాక్ ఉంది.

## “జైలర్” ఖాతాలో ఇంకో రేర్ ఫీట్.!




తమిళ తలైవర్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నటించిన లేటెస్ట్ సెన్సేషనల్ హిట్ చిత్రం “జైలర్” కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ చిత్రంలో అయితే మళయాళం నుంచి మోహన్ లాల్ కన్నడ నుంచి శివ రాజ్ కుమార్ లాంటి బిగ్ స్టార్స్ కూడా నటించారు.ఇక ఈ చిత్రం ఆల్రెడీ థియేట్రికల్ గా ఎన్నో భారీ రికార్డులతో రేర్ ఫీట్ లు సెట్ చేయగా లేటెస్ట్ గా ఇంకో రేర్ ఫీట్ ని అయితే జైలర్ అందుకున్నట్టుగా తమిళ సినీ వర్గాలు చెప్తున్నాయి. దీనితో అయితే ఇప్పుడు జైలర్ బంగ్లాదేశ్ దేశంలో విడుదల కాబోతున్న మొట్ట మొదటి తమిళ చిత్రం గా నిలిచిందట.మరి అక్కడ ఈ అక్టోబర్ 10న గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది అని తెలుస్తోంది. దీనితో ఈ అంశం తమిళ నాట ఆసక్తి గా మారింది. ఇక ఈ భారీ చిత్రానికి అనిరుద్ సంగీతం అందించాడు అలాగే సన్ పిక్చర్స్ వారు నిర్మాణం వహించారు.

## మెగాస్టార్ లైనప్.. ఇంకా ఎంతమంది బాసు?

మెగాస్టార్ చిరంజీవి సెకండ్ ఇన్నింగ్ లో ఇప్పటి వరకు ఐదు సినిమాలు చేస్తే అందులో ఒక్కటే బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. రెండు డిజాస్టర్ అయ్యాయి. రెండు ఎవరేజ్ టాక్ తో సరిపెట్టుకున్నాయి. దీంతో నెక్స్ట్ ప్రాజెక్ట్స్ నుంచి మెగాస్టార్ మరింత కేర్ తీసుకుంటున్నారు. ఈ జెనరేషన్ తన నుంచి ఎలాంటి కథలు ఎక్స్ పెక్ట్ చేస్తున్నారో మెగాస్టార్ చిరంజీవికి అర్ధమైంది. దీంతో కంటెంట్ లో కొత్తదనం ఉండేలా చూసుకుంటున్నారు. ఇక రీమేక్ ల జోలికి వెళ్లకూడదని డిసైడ్ అయ్యారంట. అందులో భాగంగా వశిష్ట మల్లిడి దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రాన్ని సెట్స్ పైకి తీసుకొని వెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. మరో వైపు స్టార్స్ దర్శకులతో కూడా కథల గురించి చర్చిస్తున్నారంట. ఇప్పటికే



త్రివిక్రమ్ శ్రీనివాస్ మెగాస్టార్ కోసం ఒక స్టోరీ రెడీ చేస్తున్నారనే ప్రచారం నడుస్తోంది. అలాగే బోయపాటి శ్రీను మంచి పవర్ ఫుల్ మాస్ కథతో మెగాస్టార్ చిరంజీవిని ఒప్పించాలని అనుకుంటున్నారంట. దీనికోసం స్టోరీ రెడీ చేసుకునే పనిలో బోయపాటి ఉన్నారని వినికిడి. ఇప్పుడు ఈ లైన్ లోకి సుకుమార్ కూడా వచ్చారంట. నిజానికి మెగాస్టార్ చిరంజీవి ఎప్పటి నుంచో సుకుమార్ తో మూవీ చేయాలని అనుకుంటున్నారంట. గాడ్ ఫాదర్ చిత్రానికి సుకుమార్ స్టైల్ లో ఒక వెర్షన్ కూడా అప్పట్లో రెడీ చేసారంట. అయితే ఇది ఎందుకనో సెట్ అవ్వలేదు. ప్రస్తుతం సుకుమార్ పుష్ప 2ని కంప్లీట్ చేసే పనిలో ఉన్నారు. వచ్చే ఏడాది ఆగష్టుకి పుష్ప 2 రిలీజ్ అవ్వనుంది. తరువాత నెక్స్ట్ ప్రాజెక్ట్ మీద సుకుమార్ ఫోకస్ పెట్టనున్నారు. పుష్ప2 రిలీజ్ తర్వాత సుకుమార్ కి టైం దొరకనుంది. సుకుమార్ రామ్ చరణ్ తో ఒక సినిమా చేయనున్నట్లు గతంలో ప్రకటించారు. కాని పుష్ప 2 రిలీజ్ తర్వాత బుచ్చిబాబు మూవీ షూటింగ్ లో చరణ్ ఉంటారు. మరో ఆరు నెలలు దొరికే ఛాన్స్ ఉండదు. ఆ టైంని మెగాస్టార్ చిరంజీవి కోసం కేటాయించాలని అనుకుంటున్నారంట. ఒక మెగాస్టార్ కోసం ఒక మంచి కథని కూడా సిద్ధం చేయాలని అనుకుంటున్నట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.